
REGD. NO. A. 40 — విడి ప్రతి 0-20 న. పై — శుక్రవారం 29-4-60

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామా నాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 18



ఒక చలువ పందిరిలో మాలాలంకృతు లవుతున్న నాయకులు.

జిల్లారాజకీయమహాసభ సందర్భంలో 24 తేది సాయంత్రం జరిగిన ఉత్సవ దృశ్యం.



మొదటిచిత్రం : ప్రతినిధులకు స్వాగతమిస్తున్న ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి. వేదికమీద ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, శ్రీ నరోత్తమరెడ్డి, శ్రీ సత్యనారాయణ రాజుగారలనుగూడా చూడవచ్చు. రెండవచిత్రం : మహాసభకు విచ్చేసిన వందలాది ప్రతినిధులలో ఒక భాగం. మూడవచిత్రం : బహిరంగసభలో ఉపన్యసిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య. మంత్రులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, శ్రీ అల్లూరు సత్యనారాయణరాజు గారలు వేదికమీద ఆసీనులై యున్నారు.

నెల్లూరుజిల్లా కాంగ్రెస్ మేళా!

మంత్రులను 'అమందానంద కందళిత హృదయారవిందుల' జేసిన రమణీయ దృశ్యాలు, స్మరణీయ స్వాగత సత్కారాలు

నెల్లూరుజిల్లా కాంగ్రెస్‌సంఘం 24 తేది వసంతోత్సవం – కాదు మేళా – జరుపుకున్నది. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు, ఆహ్వాన సంఘాధ్యక్షుడు అయిన శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్వర్యంలో బ్రహ్మాండమైన, నేత్రపర్వమైన, హృదయాహ్లాదకరమైన ఏర్పాట్లు జరిగినవి. ఈస్వాగత సత్కారాలకు తాము అమందానందకందళిత హృదయారవిందులమై పోయామన్నారు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య. దానినిబట్టే ఏర్పాట్ల బాహుళ్యతను గమనించవచ్చు.

ప్రతినిధుల సభకు, బహిరంగసభకుగూడా రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారు అధ్యక్షత వహించారు. ప్రతినిధుల సభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, మంత్రులు శ్రీ సత్యనారాయణరాజు, సుబ్బారెడ్డిగారలు ఉపన్యసించారు. అనేక విషయాలమీద చర్చలు జరిగినవి. నెల్లూరుజిల్లా అవసరాలకు సంబంధించి అనేక తీర్మానాలు గావించబడినవి.

24 తేది రాత్రి బహిరంగసభగూడా జయావహంగా జరిగింది. పదిహేనువేల మందికిపైగా ప్రజలు పాల్గొన్నారు.

24 తేది ఉదయం పురమందిరంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నూకల నరోత్తమ రెడ్డిగారి అధ్యక్షతన ప్రతినిధుల సమావేశం జరిగింది. జిల్లాలోని వివిధ తాలూకాలనుండి కాంగ్రెస్‌వాదులు అధిక సంఖ్యలో వచ్చారుగాని, ప్రతినిధుల సమావేశం ఒక బహిరంగ సమావేశంగా తయారుగాకుంటే బాగుండేది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, మంత్రులు శ్రీ సత్యనారాయణరాజు, శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గారలు పాల్గొన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు మంత్రులకు, ప్రతినిధులకు స్వాగతం చెబుతూ; వివిధ సమస్యలను సమీక్షిస్తూ సుదీర్ఘ అద్భుతవ్యాసాన్ని చదివారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు ఉపన్యసిస్తూ, కాంగ్రెస్ ప్రతిష్ఠ కార్యక్రమాలనా దిగ్విజయం చేయడమే ఈనాటి కాంగ్రెస్‌వాదుల ముఖ్యకర్తవ్యమని, సంస్థయందు ప్రజలలో గౌరవం పెంపొందించగల కార్యక్రమాలు అవసరమని, ఐక్యతతో క్రమశిక్షణతో వున్నవారు కొద్దిమందైనా చాలునని సంజీవయ్యగారన్నారు. “మీరు సలహాలివ్వండి. మీ సలహాలను పాటిస్తాం. సమస్యలను పరిష్కరించుకుందాం. కాంగ్రెస్ ప్రతిష్ఠను యినుమడింపజేద్దాం.” అని కాంగ్రెస్ ప్రతినిధులను ఉత్సాహపరచారు శ్రీ సంజీవయ్య.

శ్రీ నరోత్తమరెడ్డిగారు ప్రసంగిస్తూ కాంగ్రెస్‌వాదులు తమబాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం లేదన్నారు. కార్యకర్తలందరికీ సమానావకాశాలు లేనందున అసంతృప్తి ఆవసరం లేదని, ప్రజాసేవ చేయదలచుకుంటే పంచాయితీలు, సహకార సంఘాలు, సమితులు మున్నగు వాటిలో అవకాశాలు మెండుగా వున్నాయని, ఆ విషయాన్ని యీ మహాసభ చర్చించాలన్నారు. క్రొత్తగా కాంగ్రెస్‌లో చేరేవారు చిత్తశుద్ధితో స్వీకరించినట్లైతే వారిని అనుమానించకూడదని, వారితో కలిసి పనిచేయాలని, అట్లే క్రొత్తవారూ భావించాలని నరోత్తమరెడ్డిగారన్నారు. అంధ్రలో కాంగ్రెస్‌బలం పెరిగిపోయిందని, 1962 నాటికి యీ బలాన్ని స్థిరీకరించుకోవాలనికూడా చెప్పారు. సమితిస్థాయిలో కాంగ్రెస్ సంఘాలను ఏర్పాటుచేసే విషయం త్వరలో జరిగే ఏ. ఐ. సి. సి. ఆలోచించగలదన్నారు.

—రెండవ 12 వ పేజీలో

ராயவரபு சங்கரய்ய & ஸன்ஸ்
EXPERTS IN SILKS
ட்ரங்க் ரோட் PHONE 138 நெல்லூர்.
RATES ARE FIXED PLEASE

శాంతి నివాసము

రేఖ & మురళి ఆర్ట్సు - మద్రాసువారి 'శాంతినివాసము' అను నాటకము

నెల్లూరు

వి.ఆర్. కాలేజ మైదానంలో

గొప్ప సినీ-టి-టులచే ప్రదర్శింపబడును. టిక్కెట్టు కొన్నవారలకు బహుమతులు యివ్వబడును.

బహుమతులపంపకం రూ. 10,400

ప్రైజులు మొత్తము 117.

టిక్కెట్టు 1-కి రూ. 1-8-0 లు.

25 టిక్కెట్ల పుస్తకం రూ. 30 లు.

నాటకపు చీట్లు 25,000 మాత్రమే.

చీట్లు అమ్మకము ముగింపు

27–5–60 తేది

నాటకప్రదర్శనము - చీట్లుఎత్తుట

12–6–60 తేది.

నటీనటులు

(1) పాతాళభైరవి — పద్మనాభం
(2) గోల్లభామారాయి — పెరుమాళ్లు
(3) అంతా మనవాళ్లే — నరసింహారావు
(4) పెళ్లిచేసిచూడు — మహంకాళి వెంకయ్య
(5) పల్లెటూరిపిల్ల — కోటేశ్వరరావు
(6) ముద్దుబిడ్డ — మోహన్ దాస్
(7) వద్దంటేపెళ్లి — రమాదేవి
(8) అపూర్వచింతామణి- మణిల
(9) చేమక్క — జానకి (జ్యా)
(10) సతీఅనసూయ — బృందావనం
(11) రాజమకుటం — పార్వతి
(12) New Friend) — రాజు
(13) పెంకిపెళ్ళాం — రామచంద్రరావ్

బహుమతుల వివరములు

మొదటి బహుమతి	రూ. 5,000
రెండవ బహుమతి	2,000
3-వ బహుమతులు (2) 1-కి	500
4-వ బహుమతులు (5) 1-కి	100
5-వ బహుమతులు (10) 1-కి	50
6-వ బహుమతులు (20) 1-కి	25
7-వ బహుమతులు (25) 1-కి	10
8-వ బహుమతులు (50) 1-కి	5

బహుమతులు పొందిన చీట్లు అమ్మిన ఏజంట్లకు బహుమతులు

మొదటి బహుమతి	రూ. 250
రెండవ బహుమతి	100
మూడవ బహుమతి (2) 1-కి	25

పై నిర్ణయించిన బహుమతులు నాటకము పూర్తియైన వెంటనే పుర ప్రముఖులు 5 గురు పెద్ద మనుష్యుల యెదుట క్రమముగా ఎత్తి బహుమతులు పంచబడును.

యస్. ఆర్. సుధాకరఫండు

చిన్నబజారు—నెల్లూరు

ప్రొప్రైటరు:-

చలమల కొండారెడ్డి.

జమీన్ రైతు

శ్రీ శార్వరి, వైశాఖ శుద్ధ చవితి

29-4-1960 - శుక్రవారం

రాజకీయ మహాసభ

ఏటేటా అఖిలభారత కాంగ్రెస్‌సంఘం వార్షిక మహాసభ జరుపుకుంటున్నట్లు; రాష్ట్రస్థాయిలో, జిల్లాస్థాయిలోనూడా అలాంటి మహాసభలు జరగడం అవసరం. గతించిన సంవత్సరంలో చేసిన సేవను సమీక్షించుకొని; భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుకొని; దేశాన్ని, రాష్ట్రాన్ని, మండలాన్ని ఎదుర్కొంటున్న సమస్యలనుగూర్చి చర్చించుకొని, తమ అభిప్రాయాలను ప్రకటించి, ప్రభుత్వానికి సలహాయివ్వడం; కాంగ్రెస్ వాదులలో నూతనోత్సాహాన్ని కల్గించి, కాంగ్రెస్‌సంస్థను చైతన్య విలసితం చేయడం యిలాంటి రాజకీయ మహాసభల పుద్దేశ్యంగా వుంటుంది.

ఒకప్పుడు కాంగ్రెస్ మహాసభలు ఆడంబరంగా జరుగవలసిన అవసరం వుండివుండవచ్చు. చర్చలు, తీర్మానాలకంటే ప్రదర్శనలకు ఎక్కువ ప్రాధాన్యం వుండివుండవచ్చు. కానీ యీనాడు వాటి అవసరం కించిత్ కూడా లేదు. పైగా అలాంటి ఆడంబరాలవల్ల వ్యతిరేక ఫలితాలు కలిగే ప్రమాదంకూడా వున్నది.

ఈనాడు కావలసింది సంస్థబలం; చిత్తశుద్ధితో దేశపునర్నిర్మాణ కృషిలో నిమగ్నులుకాగల సేవకులు; అవినీతికి, అక్రమాలకు తాము అతీతులై, అలాంటివాటిని అరికట్టి కాంగ్రెస్ ప్రభుత్వాలకు, సంస్థకు గౌరవం తీసుకురావలసిన కార్యకర్తలు; దేశాన్ని, సంఘాన్ని ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రజాభిప్రాయాన్ని, తమ నిజాభిప్రాయాలను నిస్సంకోచంగా, నిర్భయంగా, నిర్మొగమాటంగా ప్రకటించి, ప్రభుత్వ విధానాలు తదనుగుణంగా రూపొందచేయవలసిన కాంగ్రెస్‌వాదులు. అంతేగాని ఆడంబరాలు, దుబారాలు కాదు.

మొన్న జరిగిన నెల్లూరుజిల్లా రాజకీయ మహాసభ విజయవంతమైనదా? నిస్సందేహంగా విజయవంతమనే చెప్పవలసి వుంటుంది. అయితే ఎందులో? రాజకీయంగాగాదు, ప్రదర్శన విలువలో. మహాసభ సందర్భంలో వెల్లివిరిసిన వుత్సాహం సహజమైనదా? అప్రయత్న కృతమైనదా? అభిమానపూర్వకమైనదా? అంటే 'కాదు' అనేదొక్కటే సమాధానం. మొన్న ప్రదర్శితమైంది కాంగ్రెస్ సంస్థ 'బలం' కాదు; కాంగ్రెస్ అధికార 'వాపు'. అంతమాత్రమే! ఇలా చెప్పుకోడం సంస్థ గౌరవప్రతిష్ఠల దృష్ట్యా అభిలషణీయం కాకపోవచ్చు; కొంత కటినంగానూ వుండవచ్చు. కాని ఆత్మవంచనకంటే, అసలు పరిస్థితులను అవగాహన చేసుకొని, లోపాలను సరిదిద్దుకొని, సంస్థను పటిష్ఠమొనర్చుకొని, మొన్న ప్రదర్శితమైన వుత్సాహం వంటిది సహజంగా, అభిమానపూర్వకంగా, అప్రయత్నకృతంగా కలుగునట్లు కృషిచేయుటలో గలిగినప్పుడే, సంస్థకు, తద్వారా దేశానికి ప్రజలకు సేవచేసిన వారమౌతాము.

జిల్లాలో ఎదురులేనిపార్టీ కాంగ్రెసు. అది వివాదరహితమైనవిషయం. కాని కాంగ్రెస్ అందరి కాంగ్రెస్‌వాదుల సంస్థగాలేదు. సఖ్యత్వంలేదు, సంఘీభావంలేదు, సేవలేదు.

వార్తలు-వ్యాఖ్యలు

చర్చల వైఫల్యం

ఏమనుకున్నామో అదే జరిగింది. భారత-చైనా ప్రధాను లిరువురు ఆరురోజులు సరిహద్దు సమస్యను చర్చించి, కడకు ఏవిధమైన అంగీకారానికి రాలేకపోయారు. నెహ్రూ-చౌఎన్‌లైల సంప్రతింపులు విఫలమైనవి. సరిహద్దు వివాదం సమస్యపై పరిష్కారం కుదరలేదు. ఇది విచారకరమైన విషయం. కడకు యీ సమస్యను పరిష్కరించుకొనేందుకు అవసరమైన ప్రాతిపదికకూడ నిర్ధారింపబడలేదు.

సరిహద్దుల నిజస్థితిపై ఉభయుల దృక్పధాలలో తీవ్రవ్యత్యాసం వున్నట్లు ప్రధానులిరువురు జేసిన సంయుక్త ప్రకటన స్పష్టం చేస్తున్నది. చర్చల వైఫల్యానికి బాధ్యత యిం[illegible]

ఆ పరిస్థితిపోయి, కాంగ్రెస్ అందరిది అనే భావం రావాలి. దాని కార్యకలాపాలలో అందరికీ భాగస్వామ్యంవుండాలి. కాంగ్రెస్ సంఘాలు ప్రజల నిత్యజీవిత సమస్యల్లో చొరవచేసుకొని పనిచేయాలి. కాంగ్రెస్ అధికారబలంతోగాకుండా, సేవాబలంతో ప్రజలసంస్థ కాగలిగినప్పుడు, అది శాశ్వతమౌతుంది; సార్థకమౌతుంది.

రాజకీయమహాసభకు చాలాధనం వ్యయమైంది. దీనివల్ల కలిగిన ప్రత్యక్ష ఫలితం, మంత్రులు ఆనందానంద కందళిత హృదయారవిందులైతే అయివుండవచ్చుగాని, కాంగ్రెస్ సంస్థమాత్రం ప్రజావిమర్శకు తీవ్రంగా గురికాక తప్పలేదు. చిన్నచెరుకూరులో పూలమాల వ్యయాన్ని దుర్వ్యయమని దుయ్యబట్టిన ముఖ్యమంత్రి, నెల్లూరు ఆడంబరాన్ని హర్షించడంలో వున్నఔచిత్యాన్ని ప్రజలు గమనించకపోలేదు. అసంపూర్ణంగా, శిథిలావస్థలోవున్న కాంగ్రెస్ మాతృమందిరాన్ని యీ డబ్బుతో పునర్నిర్మించకూడదా అని అడిగినవారు అసంఖ్యాకులు. కాఫీ మాని వేసి, తిండి తగ్గించుకొని, ముఖభోగాలు విసర్జించి భావితరాల భాగ్యోన్నతికి దోహదమీయమని పామరులను ప్రబోధించే పెద్దలు చూపేమార్గం యిదేనా? అని ప్రశ్నించిన వారిసంఖ్య తక్కువగాదు. ఇలాంటి విమర్శలకు తావివ్వకుండా, నిరాడంబరత్వాన్ని తామే ఆచరించి చూపవలసిన బాధ్యత కాంగ్రెస్‌వాదులమీద, ముఖ్యంగా మంత్రులమీద వున్నది.

ఇలాంటి మహాసభలలో వివిధ ప్రాంతాలనుండి సరైన ప్రాతినిధ్యముండి, భూసంస్కరణల వంటి ముఖ్యసమస్యల విషయంలో నిర్మాణాత్మకమైన, స్వేచ్ఛాపూరితమైన చర్చలు జరిగి, కాంగ్రెస్‌వాదుల నిజాభిప్రాయాలు వ్యక్తమైతే, అది ప్రభుత్వానికి సూచనగా వుండి, చేసేచట్టాలకు ప్రజామోదం, బలంవుండే అవకాశముంటుంది. అలాంటి ముఖ్యవిషయాల చర్చలకు ఈ మహాసభలో ఎంతవరకు అవకాశముండినదో తెలియదు.

మొత్తానికి మహాసభలను జరపడం, పదిమంది కాంగ్రెస్‌వాదులు ఒకచోటచేరే అవకాశం కల్పించడం సంతోషించదగిన విషయం. దీనికి జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డిని అభినందిస్తున్నాము. ఇక ముందైనా నేటి లోపాలకు, విమర్శలకు అవకాశం లేకుండా చేయగలిగితే సంతోషిస్తాము.

—

దియాదని శ్రీ చౌఎన్‌లై; చైనా నిరంతరవాదంవల్లనే సంప్రతింపులు జయప్రదం కాలేదని శ్రీ నెహ్రూ పరస్పరం ఆరోపించుకున్నారు.

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఒత్తిడివల్ల నల్ల చైనా దిగివస్తుందనీ, యిండియాకు ఆమోదయోగ్యమయ్యే ప్రతిపాదనలతో చైనా ప్రధాని ఢిల్లీవస్తున్నారని, సరిహద్దు వివాదం పరిష్కారం కాగలదని ఆశించినవారు లేకపోలేదు. చైనాప్రధాని కొన్ని ప్రతిపాదనల్ని తీసుకువచ్చాడు కాని అవి మనకు ఆమోదయోగ్యమైనవికావు. పశ్చిమాన లడఖ్ ప్రాంతంలో చైనా ఆక్రమించుకొనివున్న అక్సాయ్‌చిన్ ప్రాంతాన్ని తమకు వదలివేస్తే, ఈశాన్య సరిహద్దులో మాక్‌మాహన్ రేఖను మన పొలిమేరగా తాము గుర్తిస్తామనేది చైనావారి రాజీప్రతిపాదన. ఈశాన్య సరిహద్దులో చైనా అధికారికంగా గుర్తిస్తామని చెప్తున్నప్రాంతం ఆనాదిగా యిండియాదే అయినప్పుడు యిందులో చైనావారి సుహృద్భావమేమిటో అర్థంకావడంలేదు. దీనికిబదులు పద్ధతి ప్రకారం పరిష్కరించబడిన పశ్చిమ సరిహద్దున భారతభూభాగమైన లడఖ్ ప్రాంతంలో అక్సాయ్‌చిన్ ప్రాంతమును తమకివ్వమని చైనాకోరడం న్యాయంకాదు. ఈ ప్రతిపాదనను తిరస్కరించి, భారతప్రధాని శ్రీ నెహ్రూ తనదేశభక్తిని, విజ్ఞతను చాటుకున్నారు. చైనావారి బుజ్జగింపులకు లొంగకుండా భారత ప్రజాభిప్రాయాన్ని మన్నించి గౌరవించినందుకు శ్రీ నెహ్రూ అభినందనీయుడు. ఈ రాజీప్రతిపాదన భారత ప్రభుత్వానికి అంగీకారంకాదని తెలిసికూడ, చైనాప్రధాని సంప్రతింపులకు యింతదూరం ఢిల్లీకివచ్చాడంటే, నెహ్రూ ను బుజ్జగించి, మోసపుచ్చవచ్చునని భావించివుండవచ్చు. కాని చౌ ఎన్ లై వల్లించిన కంఠతా నీతిసూత్రాలకు ప్రధాని శ్రీ నెహ్రూ [illegible] పోకపోవడం సంతోషకరమైన విష[illegible] ఇంతమాత్రానికి చైనాప్రధాని యింతద[illegible]ం వచ్చియుండవలసిందిలేదు.

ఆనాదిగా వస్తున్న సరిహద్దును ఇండియా పొలిమేరగా అంగీకరించాలనీ, హఠాత్తుగా అక్రమంగా ఆక్రమించిన భారతభూభాగాన్ని చైనాసేనలు వదలిపెట్టాలనీ భారతదేశం కోరుతున్నది. దాదాపు 9 వేల చదరపుమైళ్ల భారతభూభాగమును చైనా ఆక్రమించివుంది. కాని యీ వాస్తవ పరిస్థితిని చైనాగుర్తించకుండా, 'నాకున్నదానిని నేను వదలను, వున్నదున్నట్లు వుండాల' నేది రాజీమార్గం కాదు.

చర్చలు వైఫల్యం పొందినా, సరిహద్దు వివాదాన్ని అంతటితో వదలివేయకుండా, మళ్లీ ఉభయప్రధానులు చైనా రాజధానిలో కలుసుకోవాలనీ; యీలోగా యీ సమస్యకు సంబంధించి చారిత్రిక తదితర యిదార్థ విషయాలను బాగా అధ్యయనం చేసి, చర్చించి, నివేదికలు తయారు చేయించాలనీ; యీ చర్చలు జరిగేకాలంలో సరిహద్దు ప్రాంతాలలో సంఘర్షణలేవీ జరుగకుండా కట్టుదిట్టాలు చేయటానికి ప్రధాన మంత్రులిద్దరు నిర్ణయించడం హర్షించతగిన విషయం. ఈ చర్చలు, యీ సమస్యలోని ఉద్రిక్తతను తగ్గించడానికి దోహదపడుతాయి.

—కొరవ 11-వ పేజీలో

ప్రజలపథకంగా, రాష్ట్రప్రభుత్వంచే కావలికాల్వ నిర్మాణం — కావలిలో మంత్రిత్రయ నిర్ణయం; వాగ్దానం

అప్పుగా, అభివృద్ధిపన్నుగా 80 లక్షలు చెల్లించుటకు రైతుల అంగీకారం

———o———

కావలిరైతుసభ: శ్రీ సంజీవయ్య, శ్రీ సత్యనారాయణ రాజులను సుముఖులను జేసిన శ్రీ సుబ్బారెడ్డి కృషి

కావలి కాల్వకొరకు మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు చేసిన భగీరథ ప్రయత్నం ఫలించింది. కావలికాల్వ నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యను, ఇరిగేషన్ మంత్రి శ్రీ అల్లూరు సత్యనారాయణరాజుగారలను ఒప్పించ గలిగారు శ్రీ సుబ్బారెడ్డి.

23 తేది కావలిలో జరిగిన మంత్రిత్రయ (సంజీవయ్య, సత్యనారాయణ రాజు, సుబ్బారెడ్డి) సమావేశంలో, కావలి కాల్వను ప్రణాళికా సంఘంతో సంబంధంలేని ప్రాజెక్టుగా; కావలి రైతులు అప్పుగా 40 లక్షలు, అభివృద్ధిపన్ను రూపేణా మరొక 40 లక్షలు చెల్లించే షరతుతో; ప్రజల పథకంగా రాష్ట్రప్రభుత్వం నిర్మించుటకు నిర్ణయించబడింది. మంత్రులు తమనిర్ణయాన్ని కావలిరైతుసభలో ప్రకటించారు. మంత్రులు కోరినమొత్తాన్ని చెల్లించుటకు రైతులు అంగీకరించారు.

కావలికాల్వ పథకానికి సుమారు కోటిరూపాయలు ఖర్చవుతుంది. దీని వల్ల ప్రస్తుతం 39 వేల ఎకరాలకు, నాగార్జునసాగరం నీరువచ్చినపుడు 110 వేల ఎకరాలకు నీటిపారుదల వసతి లభిస్తుంది.

23 తేది సాయంత్రం కావలి మిలిటరీ మైదానంలో కావలకాల్వ రైతుల మహాసభ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షతన, జయప్రదంగా జరిగింది. సభకుముందు నూరు బండ్ల ఎద్దులతో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి గారలను, పురవీధుల గుండా, కావలి ప్రజలు ఉత్సాహంతో ఊరేగించారు.

మొదట మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గారు మాట్లాడుచూ, యీ కాల్వ సాధించడం తనకు సంభవించినదనీ; రైతుబిడ్డ, ప్రజల కష్టసుఖాలు బాగా ఎరిగిన వాడైన పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ సత్యనారాయణరాజు గారే కావలికాల్వకు భిక్ష పెట్టవలసి వుందన్నారు. కావలిరైతుల తరఫున రు. 30 లక్షలు అప్పు యిస్తామని తాను చెప్తున్నాననీ, కాగా పబ్లిక్ వర్క్సు మంత్రి రు. 50 లక్షలు యివ్వాలంటున్నారనీ, అయితే యీ వివాదాన్ని ముఖ్యమంత్రి మధ్యస్థానికి వదిలినామనీ శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

శ్రీ అల్లూరు సత్యనారాయణరాజుగారు మహాసభను ప్రారంభిస్తూ, ఎట్లయినాసరే కావలికాల్వను సాధించాలని శ్రీ ఏ. సి. పట్టుదలగా వున్నారనీ, 1936 నుండి గల యీ కాల్వ ఆందోళనను గమనించినామనీ చెప్పారు. కనుపూరుకాల్వ వచ్చింది, కావలి కాల్వ రాలేదని వగవ బనిలేదనీ, కొద్ది మొత్తాన్ని పరిశీలనకు కేటాయించడంతప్ప కనుపూరుకాల్వ సాధించబడిందేమీ లేదనీ, దానినింకా ప్లానింగ్ కమిషన్ అంగీకరించలేదనీ శ్రీ రాజాగారు వెల్లడించారు. కావలికాల్వను, రైతులనుండిఅప్పులు, బెటర్ మెంటు పన్నులను వసూలుజేసి నిర్మించాలను కుంటున్నామనీ; ప్రతిఎకరా పైరుపెట్టి ఎండబెట్టుకొని నష్టపడేదానికంటే ఆ పంటల నష్టంలో కొంతభాగం—రు. 50 లక్షలు అప్పుగానూ; రు. 40 లక్షలు బెటర్ మెంటు పన్నుగానూ యివ్వమని మంత్రి శ్రీ సత్యనారాయణరాజుగారు కావలి రైతాంగాన్ని కోరారు.

పిమ్మట ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య



కావలికాల్వకొరకు భగీరథ
ప్రయత్నంజేసిన మంత్రి
శ్రీ ఏ. సి సుబ్బారెడ్డి

గారు మాట్లాడుచూ, నాటికి 8 సంవత్సరాలు ఫలితంవస్తేనే నీటివనరుల ప్రాజెక్టులను చేబట్టాలని ప్లానింగ్ కమిషన్ అభిప్రాయపడుతున్నదనీ, కాగా నాటికి 2.48 ఫలితం వచ్చే కావలికాల్వను ప్లానింగ్ కమిషన్ ఆమోదించదనీ ఖచ్చితంగా చెప్పారు. 'ఉక్కుమనిషి' ఏ. సి., 'స్టీలుమనిషి' రాజాగారు కావలిరైతుల గురించే ఆలోచిస్తున్నారనీ, సుబ్బారెడ్డి చెప్పినట్లు 30 లక్షలు గాకుండా, శ్రీ సత్యనారాయణరాజుగారు చెప్పినట్లు 50 లక్షలు గాకుండా, మధ్యస్థంగా 40 లక్షల అప్పు, 40 లక్షల బెటర్ మెంటుపన్ను ఇవ్వమని ముఖ్యమంత్రి కావలిరైతులను కోరారు. ఈనాటి ఉత్సాహాన్ని ముందుకూడ ప్రదర్శించి కావలికాల్వను సాధించుకోవలసినదిగా చెప్పారు.

ఎకరాకు రూ. 100 లు చొప్పున అప్పు; నాలుగేళ్లలో వాయిదాలపై చెల్లించే షరతుతో ఎకరాకు రూ. 100 లు బెటర్ మెంటు పన్ను ప్రభుత్వానికిచ్చుటకు అంగీకరిస్తూ, వెంటనే కావలికాల్వ పని ప్రారంభించాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును కోరుతూ శ్రీ పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి ప్రతిపాదించిన తీర్మానమును మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

సుబ్బారెడ్డిగారి కృషి

రైతుమహాసభకు ముందు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, నీటిపారుదలమంత్రి శ్రీ సత్యనారాయణరాజుగారలు కావలి చేరిన వెంటనే, శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గారు వారితో ఒక సమావేశం జరిపి, వారిచేత కావలికాల్వ పథకాన్ని ఆమోదింపజేయుటకు చాల శ్రమతీసుకున్నారు. మొదట్లో సత్యనారాయణరాజు, సంజీవయ్యగారలు పసిమిగా అన్నా, శ్రీ సుబ్బారెడ్డిగారి కృషి వల్ల, యీ స్కీముకింగా కావలి రైతాంగం 40 లక్షల రూపాయలు అప్పుగా యివ్వనట్లు; మరొక 40 లక్షల రూపాయలు అభివృద్ధిపన్నుక్రింద (ఎకరాకు 100 రూపాయల చొప్పున, నాలుగు వాయిదాలలో) చెల్లించునట్లు ఒక అంగీకారానికి వచ్చి, ప్లానింగు కమిషన్‌తో నిమిత్తంలేకుండా ప్రజల పథకంగా రాష్ట్రప్రభుత్వమే కావలికాల్వను నిర్మించునట్లు ఒక నిర్ణయానికి వచ్చి, ఆ నిర్ణయం కావలికాల్వ రైతుమహాసభలో ప్రకటించబడింది.

శ్రీ సుబ్బారెడ్డిగారి పట్టుదలకు, కార్యదక్షతకు యీ కావలికాల్వ పథకం ప్రత్యక్ష నిదర్శనం. ఈ పథకం విషయంలో మంత్రివర్గంలో సుబ్బారెడ్డిగారు 'ఏనుగపట్టు' పడుతున్నారని శ్రీ సత్యనారాయణరాజు; యిక్కడికి మూడుసార్లు మంత్రివర్గంలో చర్చకువచ్చి అపరిష్కృతంగా వున్నదని, సుబ్బారెడ్డిగారి ఒత్తిడికి తట్టుకొనలేక తాము కావలికి వచ్చామని, 26 తేది జరుగు మంత్రివర్గ సమావేశములో దీనినిగూర్చి తేల్చివేయగలమని శ్రీ సంజీవయ్యగారలన్నారు. 27 తేదినాడు కావలి కాల్వ పథకం విషయం చర్చించుటకు ఇరిగేషన్ శాఖ వున్నతాధికార్ల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ సత్యనారాయణ రాజుగారు చెప్పారు.

నెల్లూరు సూపరింటెండింగ్ ఇంజనీరు - ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు - కలెక్టరు ప్రభృతుల వల్ల కావలికాల్వ స్కీమునుగూర్చి, ఆ ప్రాంతంలో పంటల పరిస్థితినిగూర్చి మంత్రులు వివరాలు తెలుసుకున్నారు.

కావలికాల్వ పథకం

ఈ పథకానికి 91 లక్షలు ఖర్చవుతుందని; సంగం ఆనకట్టవద్ద ప్రారంభమయ్యే ఈ కాల్వ గుండా 1680 క్యూసెక్కుల నీరు ప్రవహించి, ఆత్మకూరు తా॥ లోని కొన్ని గ్రామాలు, కోవూరుతాలూకా సర్విహోత్తర గ్రామాలు, కావలి తాలూకా మధ్య గ్రామాలలోని 54 చెరువులకు నీరు సరఫరా చేస్తుందని; ప్రస్తుతం 21 వేల ఎకరాల ఆయకట్టుకు స్థిరమైన నీటివసతి కల్గిస్తుందని; నాగార్జునసాగర్ నీరు వచ్చినపుడు యీ కాల్వక్రింద 1 లక్ష 10 వేల ఎకరాలకు నీరు సరఫరా అయ్యే అవకాశం వుందని, ప్రస్తుతం యీ కాల్వ నిర్మాణంవల్ల నాటికి 2.48 సంవత్సరాలకు ఫలితం వస్తుందని ఇంజనీర్లు వివరించారు.

ఇంజనీర్లు చెల్లించిన ఆయకట్టు 21 వేలతో దానితో మంత్రి శ్రీ సుబ్బారెడ్డి, కావలి

—కొరకు 8 వ పేజీలో

ఇతర కార్యక్రమాలు

- విజయలక్ష్మి ప్రసూతి వార్డు ప్రవేశోత్సవం
- బ్లాకు ప్రారంభోత్సవం
- వకీళ్ల సన్మానం

[మా విలేఖరి]

విజయలక్ష్మి ప్రసూతివార్డు ప్రవేశోత్సవం

23 తేది ఉదయం, కావలివాస్తవ్యులు శ్రీయుతులు పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డి గారలు రు. 16 వేల వ్యయంతో నిర్మించి యిచ్చిన 12 పడకల వసతిగల విజయలక్ష్మి ప్రసూతివార్డును, పరిశ్రమలమంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డిగారు ప్రవేశోత్సవం జరిపారు. నాటి కార్యక్రమానికి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డి అధ్యక్షతవహించారు. మంత్రి శ్రీ సుబ్బారెడ్డిగారికి అధ్యక్షులకు దాతలు శ్రీ కోటారెడ్డి, తిరుపతిరెడ్డిగారలు స్వాగతంచెప్పారు.

సభాధ్యక్షులు శ్రీ రాఘవరెడ్డి మాట్లాడుతూ ఎవరైనా దానంచేసేముందు, తాము ప్రభుత్వానికి పన్నులు చెల్లించారా లేదా ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. భూసంస్కరణలను బలపరిచారు. స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజాజీని తీవ్రంగా విమర్శించారు. శ్రీ తీగల దశరథరామిరెడ్డిగారిని రాజ్యసభ్యునిగా గెలిపించాలని శ్రీ రాఘవరెడ్డి కావలి ప్రజలను విజ్ఞప్తి చేశారు.

శ్రీ తేగాల లక్ష్మీనరసారెడ్డి గారు ప్రస్తుత ఆస్పత్రులస్థితి దుర్భరంగా వున్నదంటూ గవర్నమెంటు డాక్టర్లు ప్రైవేటు ప్రాక్టీసు చేయకూడదన్న ప్రతిపాదనను వ్యతిరేకించారు.


డాక్టరు యం. వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కావలి ఆస్పత్రుల అభివృద్ధికి శ్రద్ధ వహించాలని కోరారు. మెడికల్ కాలేజీలలో చేరేటప్పుడే వారు విధిగా గవర్నమెంటు ఆస్పత్రులలో పనిచేయాలనే నిబంధన విధిస్తే, డాక్టర్లకొరత కొంతైనా తీరగలదన్నారు.

శ్రీ పుచ్చలపల్లి సుందరరామిరెడ్డిగారు, కావలిఆస్పత్రి డాక్టర్లు బి. కృష్ణారావు దంపతుల సేవలను కొనియాడారు.

మంత్రి శ్రీ సుబ్బారెడ్డిగారు దాతలను అభినందిస్తూ, దక్షిణకోరి వస్తున్న దుంచరిత ... హేతువైన ... చేయాలని ... డాక్టర్లు ప్రైవేటు ప్రాక్టీసు చేయకూడదన్న ప్రతిపాదనను ప్రోత్సహించక తప్పదన్నారు.

దాతలు శ్రీయుతులు పి. కోటారెడ్డి, బి.

—కొరకు 8 వ పేజీలో



అల్లూరుప్రాంతంలో రెండవకారు తనిఖీ

రైతుల ఆందోళనవల్ల, పి. డబ్ల్యు. డి. అధికార్లు మోపూరు, ఇందుపూరు, పురిణి, అల్లూరు వగైరా గ్రామాల భూములు తనిఖీ చేసినారు. రైతులు వెంబడివుండి పొరుదల గాని భూములను చూపించినారు. ఇందుపూరులో, నేను మరొక సలహైనంది రైతులం పోయి అన్నివివరాలు అధికార్లకు విన్నవించినాము.

ఈ దఫా నీటిసరఫరా విషయంలో పొరపాటు జరిగిందని విచారం వెలిబుస్తూ యిక మీదట జరుగనివ్వమని, అవసరమైతే వచ్చి తనిఖీచేసి, పొరుదలకాని భూములకు నీరు యిస్తామని వాగ్దానం చేశారు.

అధికార్లు స్వయంగా వచ్చి, పరిస్థితులు పరిశీలించి రైతులతో ప్రత్యక్ష సంబంధం పెట్టుకొన్నందుకు రైతులు ఎంతో సంతోష పడుతున్నారు. ఇకమీదటకూడా యీవిధంగానే జరగాలని కోరుతున్నాను.

—ఏలూరు దశరథరామిరెడ్డి.

ఒలుకానిపల్లి ప్రవేశోత్సవం

కోటపల్లికూడూరు సమితిలో చేరవ చిన్నగ్రామం విలుకానిపల్లిలో నూతనంగా నిర్మింపబడిన ప్రాథమిక పాఠశాల భవనానికి శాసనసభ్యులు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి గారు 7 తేది ప్రవేశోత్సవం జరిపారు. సమితి అధ్యక్షులు శ్రీ మెట్టా రాజగోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీ రావెళ్ల రామలింగయ్య నాయుడుగారు పతాకావిష్కరణం గావించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి వుపాధ్యాయుడు శ్రీ బి. కృష్ణమూర్తిగారు నివేదించారు. శ్రీ తిరుమూరు కృష్ణారెడ్డి, బి. డి. ఓ. శ్రీ దస్తగిరి గారలు వుపన్యసించారు. వచ్చినవారికి వుపాహార విందుకూడా జరిగింది.

—ఏ. హనుమంతరావు.

విన్నవాల గ్రంథాలయ దాత

వయసులో చిన్నఅయినా, దాతృత్వంలో పెద్దవాడనిపించుకున్న శమ్మ వారి పాలెం వాస్తవ్యుడు శ్రీ కాకు రామచంద్రారెడ్డి, మా గ్రామ గ్రంథాలయానికి రూ. 200 లు విరాళ మిచ్చారు. వీరి జ్ఞాపకార్థం వీరి పేర గ్రంథాలయాన్ని స్థాపించ నిశ్చయించాము. యిట్టి ప్రజాహిత ధర్మకార్యములు చేయుటకు వీరికి శ్రీరామచంద్రుడు ఆయురారోగ్యైశ్వర్యములు ప్రసాదించుగాక!

—అరవభూమి బలరామరెడ్డి.

ముంగమూరు కాంగ్రెసు స్వానుభవం!

పార్టీసభ్యుడుగా, కార్యదర్శిగా పనిచేసిన నాకు కమ్యూనిస్టుపార్టీ నిజరూపాన్ని గ్రహించే భాగ్యం కలిగింది. వీరు పార్టీనినాదాలు, పరదూషణలతో సంతృప్తి పరచడం తప్పితే, పేదలకు చేసిందేమీ లేదు. తమ వ్యక్తిగత ఈర్ష్యాద్వేషాలను తీర్చుకొనుటకు వీరు పేదలను సాధనాలుగా వుపయోగించుకుంటున్నారు. వీరు ఎవరినైతే ధనికవర్గం - బూర్జువాలంటారో వారికంటే వీరు పేదలకు ఒరగబెట్టిందేమీ లేదు. తమ వ్యతిరేకులందరిని, వారు నిరుపేద దినకూలీలైనాసరే, ధనికులక్రింద లెక్కగడుతారు. గ్రామ సాముదాయక పనులుగూడా జరుగనివ్వరు. వీరి యీ ధోరణి నాకు నచ్చలేదు. దీనిని వ్యతిరేకించా



11 తేది రాత్రి కడనూతలవద్ద జరిగిన కలెక్టరుకారు ప్రమాదపు దారుణ దృశ్యం.
—ఫోటో : జ్యోతి స్టూడియో, కావలి.

పనే కారణంతో నామీద దౌర్జన్యంజరిపారు. దేశహితాన్ని, గ్రామక్షేమాన్ని కోరే ఆత్మాభిమానం కలవారందరు కమ్యూనిస్టు పార్టీనుండి బయటకురావాలని కోరుతున్నాను.

—ఏ. వి. ఆచారి.

కంపసముద్రం క్షామం

ఈ ఫిర్కాలో గత రెండుసంవత్సరాలలో వర్షం లేనందున పంటలులేవు. ఈ సంవత్సరం గతసంవత్సరంకంటే వర్షం తక్కువైనందున, ఆరుగ, వులవ, జొన్న వగైరా మెట్టపైర్లు అరవభాగం కూడా ఫలించలేదు. ఫిర్కాలోని మైనరు ఇర్రిగేషను చెరువుల క్రింది పొలందుపోయింది. ఈ పరిస్థితులను పరిశీలించిన అధికారిలేరు. పంటనష్టమైనచోట శిస్తు మాఫా యివ్వలేదు. బావులలో నీళ్ళులేవు. నీటిక్రింద పైర్లుకూడా నాల్గవవంతు పండలేదు. త్రాగునీటికి యిబ్బంది పడిపోతున్నారు. కావున మా క్షామ పరిస్థితులను గమనించి తగువిధంగా సహాయపడ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

—పి. రామిరెడ్డి.

చేజర్లకేసు త్రోసివేత

5—9—59 తేది జరిగిన పంచాయతీ 1.వ వార్డుఎలక్షనుకు సంబంధించి, ఎన్నికవాయిదా వేసినట్లు ఎలక్షను ఆఫీసరుచేత ఓడిపోయిన పార్టీవారు నిర్బంధంగా వ్రాయించుకున్నారని, ఎలక్షను ఫలితం పత్రాలందులో ప్రకటింపబడినదని యివ్వబడిన రిపోర్టుపై, పోలీసు శ్రీ తూమాటి నారాయణరెడ్డి యిద్దరు కుమారులమీద, మరి నల్గురుమీద ఇం. పీ. కో. 143, 379, 511 సెక్షన్లక్రింద పెట్టబడిన కేసును, ఆత్మకూరు సబ్ మేజస్ట్రేటుగారు విచారించి, కేసును త్రోసిపేస్తూ 21 తేది తీర్పుచెప్పారు.

తిక్కవరం తపాలు

ఉదయగిరి సబ్ ఆఫీసుక్రిందవున్న తిక్కవరము, అల్లంపాడు, చిన మాచునూరు, కంచిపాడు వగైరా గ్రామాలకు వారానికొకసారికూడా తపాలుఅందడంలేదు. మా గ్రామాలకు పోస్టాఫీసులు లేనప్పుడే ఎంతో సౌకర్యంగా వుండినదనిపిస్తున్నది. పోస్టల్ సూపరింటెండెంటుగారు మాకు తపాలు సక్రమంగా అందుటకు వెంటనే తగినచర్యలు గైకొందురని కోరుతున్నాము.

—ఆర్. శంకరయ్యనాయుడు.

ముత్తుకూరు శిక్షణ

పంచాయతీ అధ్యక్షుల ప్రథమ శిక్షణ కేంద్రము ముత్తుకూరులో 7 తేది మొదలు 14 తేదివరకు జరిగింది. ఈ కేంద్రానికి జరిపట్టు అధ్యక్షులు శ్రీ వెంకురామానాయుడు గారు ప్రారంభోత్సవం గావించారు.

—కొరవ 10.వ పేజీలో

పాఠశాలల వార్షికోత్సవాలు

పొదిలి

ఉన్నత పాఠశాల వార్షికోత్సవం 11తేది ఒంగోలు రిటైర్డు హెడ్మాస్టరు శ్రీ డి. రాఘవరావుగారి అధ్యక్షతన జరిగింది. ప్రధానోపాధ్యాయుడు నివేదిక చదివారు. శ్రీ యం. వి. నరసింహంగారు, సభాధ్యక్షుడు విద్యారంగంలో చేసినసేవ నగ్గడించారు. వివిధ వేషధారణ లనంతరం బహుమతుల పంపకము, తెలుగు హిందీ నాటికా ప్రదర్శనములు జరిగినవి.

ఆ రోజే పొదిలి పూర్వవిద్యార్థి సంఘం వారుకూడా శ్రీ రాఘవరావుగారి అధ్యక్షతనే తమ వార్షికోత్సవాన్ని జయప్రదంగా జరుపుకున్నారు. —డి. వెంకట్రావు.

పొతకమూరు

హైస్కూల్ ఆవరణంలో రమ్యంగా అలంకరింపబడిన రంగస్థలంలో, దర్శి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ రావిపాటి మహానంద గారి అధ్యక్షతన 9 తేది వైభవోపేతంగా జరిగింది. పొదిలి హెడ్మాస్టరు శ్రీ జి. మునుస్వామినాయుడుగారు విద్యార్థులు భౌతిక విజ్ఞానమునకుతోడు, ఆధ్యాత్మిక చింతనను కూడా అలవరచుకో వలసిందిగా పురోబోధించారు. విద్యార్థి నాయకుడు శ్రీ యం.వి. నారాయణ స్కూలు అభివృద్ధిలో హెడ్మాస్టరు చలపతిరావుగారి కృషిని సోదాహరణంగా వివరించారు. హెడ్మాస్టరుగారు తన నివేదికలో విద్యార్థులసంఖ్య పడిపోవుటకు కారణం విద్యార్థుల పేదతనమేనని, తదభివృద్ధికి మార్గం వుచిత భోజన వసతి గృహస్థాపనేనని నుడివారు. హైస్కూలు కమిటీ కార్యదర్శి శ్రీ అన్నదానాచార్యులు గారు, చలపతిరావుగారి సేవకు అభినందన చిహ్నంగా మాలాలంకృతునిజేసి సత్కరించారు. 'నాటక' నాటకం తర్వాత, తాళ్లూరు సమితి అధ్యక్షుడు మన్నెం గోవిందయ్య బహుమతి ప్రదానం జరిపారు. —బి. వి.

ఉదయగిరి

సీతారాంపురం హైస్కూలు అసిస్టెంటు ఇంజనీరు శ్రీ ఏ. ఆర్. రామచంద్రరావుగారి అధ్యక్షతన హైస్కూలు వార్షికోత్సవం జరిగింది. ఆత్మకూరు ప్రధానోపాధ్యాయుడు శ్రీ డి. సీతారామదాసు గారు నూతన పరీక్షా విధానాన్నిగూర్చి వుపన్యసించారు. విద్యతో పాటు సుగుణ సంపత్తినికూడా విద్యార్థులు పొందాలని హితవుచెప్పారు. తెలుగుయువజన సంఘమువారిచ్చిన ప్రత్యేక బహుమతి అబ్దుల్ సలాం గారికి బహూకరింపబడింది. రాత్రి 8 గంటలనుండి నైజాని కప్రదర్శనలు చక్కగా జరిగినవి.

—సయ్యద్ ఖాదరువల్లి.

నల్లపాడ

శ్రీ వెంగమాంబా జిల్లాపరిషత్ వున్నత పాఠశాల ప్రథమ వార్షికోత్సవం, పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునంగారి అధ్యక్షతన 10 తేది జయప్రదంగా జరిగింది. హెడ్మాస్టరు శ్రీ డి. వి. రాఘవయ్య, విద్యార్థి నాయకుడు శ్రీ పచ్చవ వెంకటసుబ్బయ్యగారలు నివేదికలు చదివారు. పాఠశాలకట్ల గ్రామస్థుల శ్రద్ధకు భవనమే నిదర్శనమని, స్వయంకృషితో నిర్మించా అభి

—కొరవ 10.వ పేజీలో

సేదదీర్చుటకు సేవామందిరం

నిర్మల కాఫీబార్

మా అంగడి మిద్దెపైననే

స్పెషల్ పక్కపొడి	వీశ రూ.	13—00
స్పెషల్ కాఫీపొడి	పౌను	3—50
ప్లాంటేషన్ కాఫీపొడి	పౌను	3—25
హోటల్ బ్లెండెడ్ కాఫీపొడి	పౌను	3—25

వ్యాపారస్తులకు మంచి కమీషను
అన్నిరకములైన ఫాన్సీసామానులు దొరకును.

నిర్మలా కాఫీ వర్క్సు
ట్రంకురోడ్డు :: నెల్లూరు



నిరాయుధీకరణ -

అఖరుకు తెలుపు తెలుపే నలుపు నలుపేనా?

నిరాయుధీకరణ విషయంలో రష్యా - అమెరికా ప్రతినిధుల సంవాదం జెనీవా చర్చలలో చిత్రంగా జరిగింది. ఇంతకంటె విచిత్రమైన సంవాదాలు సైతం ముమ్ముందు జరగవచ్చును. దీనికంతటికీ కారణం ఒకటే. మానవాళిని ఒక్క నిమిషంలో సర్వనాశనం చేయగల సాధనాలు ఉభయులవద్ద వున్నవను, పెద్దమనిషివి నీవా, నేనా అనే అంశం మీద తప్ప మరో అంశాన్ని గూర్చి వారేమి చర్చించగలరు?

శ్రోతలకు వినోదాన్ని కలిగించే ఒక సంవాదం వినండి. అమెరికా ప్రతినిధి: 'మేమింతవరకు పది, పన్నెండు పరిష్కారమార్గాలు సూచించినాము. అందులో ఒక్కదానిని కూడా అంగీకరించని రష్యన్ల చిత్తశుద్ధిని గూర్చి ఏమనవలెను?' రష్యా ప్రతినిధి: 'అయ్యా, మేము చేసిన ప్రతిపాదనలలో అంగీకార యోగ్యమైనదేదో, కానిదేదో మీరెందుకు చెప్పరు? మేము సూచించిన అంశములందు మీరేమేమి మార్పులు చేయదలచెదరో చెప్పండి, చూద్దాం?'

ఇంకొక మచ్చుతునక. అమెరికా ప్రతినిధి: 'చర్చలు ప్రారంభించడానికీ, సమాధాన మార్గాన్ని వెతకడానికీ ప్రాథమికంగా కొన్ని సూచనలను మా పక్షం సూచించింది. అందులో స్పష్టమైన ప్రతిపాదనలున్నవి. వాటిలో నుంచి మీకు నచ్చినవిగా కన్పించిన వాటిని చూడరాదా?'

ఆయన ఇంకా ఇట్లనెను: 'ప్రప్రథమంగా మేమెవరం అణుశక్తి సంచాలిత సాధనాలను ప్రయోగించమని అట్టి సాధనాలను కలిగిన అగ్రరాజ్యాలన్నీ వెంటనే ప్రకటించవలెనని మీరు కోరినారు. అట్లా ఎట్లా కుదురుతుంది? నిరాయుధీకరణలో అడుగడుగునా అంతర్జాతీయ తనిఖీ బందోబస్తు కావద్దా? మేమనేది ఒకటే — కంట్రోలు చేయలేని అంశాలపై ఆడంబరంగా ప్రకటనలు చేసేకంటే, వీలైనంతవరకు సరియైన అంతర్జాతీయ తనిఖీ పద్ధతిని ప్రవేశపెట్టుకుంటూ అందుకు తగినట్లుగా ప్రయోగాలను ఆపుకుంటూ పోవలెను. ఇందులో తప్పేముంది?'

అమెరికా ప్రతినిధి మరికాసేపు లెక్చర్ పొడిగించి ఇట్లనెను: 'అణుశక్తి సంచాలిత సాధనాల కన్న హానికరముండా విశ్వప్రయత్నం చేయవలెను. ఇంకొకమాట. అమెరికాలో అణుశక్తి సంచాలిత సాధనాలకు 'మసాలా' తయారుచేసే స్థావరాలు అయిదున్నవి. ఆదేవిధంగా రష్యాలో ఇట్టివి ఎన్ని గలవో తెలియజేసి, అణుశక్తి సంచాలిత సాధనాలను తగ్గించే పథకం మంజూరైనపుడు, అట్టి స్థావరాలలో తగ్గించవలసిన వాటి అంశాన్ని తనిఖీచేయనిస్తారా? ఒకచోట ఒక స్థావరం నిలుపుదల అయినట్లు ప్రకటించబడితే, అది మరొక రూపంలో మరొకచోట ప్రత్యక్షంగాకుండా వుండే తనిఖీపద్ధతి వుండవలెను. ఇదీ మా పక్షం అసలు మాట. ఇది మౌలిక ప్రాముఖ్యం. ఇక పేచీ ఎందుకు?'

పైని చెప్పిన వాద ప్రతివాదాల సారాంశాన్ని విని, రష్యన్లు—అమెరికన్లు ఇక ఈ అంశంలో సమాధానానికి రారనే భ్రమలో పడరాదు. లోలోన ఉభయులకు సమాధాన మార్గం తప్పదని తెలుసును. అమెరికన్లు రష్యన్లకు సమీపంగా వస్తున్నారు — ఈ అంశాన్ని చర్చించడంలో. దానికి కారణాలు వినండి.

రష్యన్లు తనిఖీ విషయంలో మొండికట్టు వదిలినారు. తనిఖీచేయగల ప్రయోగాలను కట్టిపెట్టడానికైనా సరే ఒప్పందానికి సిద్ధమే నన్నారు. మిగిలిన వాటి విషయంలో, ఒక అధ్యయనం కావాలన్నారు; అవగా వాటిని సైతం ప్రయోగించేది లేదనే నైతికమైన ఒక కట్టుబాటు కావలెనన్నారు. మనం కనిపెట్టలేని వాటి విషయమై ప్రకటనలు — వాటిలో మర్మమేమి, గిరి — ఇదంతా ఎందుకో అర్థం గాదనే అన్నారు. ప్రజాస్వామిక రాజ్యాలు కట్టుబడగా నియంతల రాజ్యాలు వీటిని ఉల్లంఘిస్తే ఏమికావలెను? కావున అది మినహా ఒప్పందం అంగీకారయోగ్యం అని అమెరికన్లు తెలియజేశారు.

అందుకుగూడా అమెరికాలో ఆక్షేపణ వచ్చింది. అందుకు సమాధానంగా అమెరికా ప్రభుత్వ పక్షాన ప్రతినిధులకు క్రిందివిధంగా తెలియజేయబడినది: 1) 22 ఆగస్టు 1958 న అణుశక్తి సంచాలిత సాధనాల ప్రయోగాన్ని 31 అక్టోబర్ 1958 నుంచి ఆపుచేయడమవుతుందని అమెరికా అధ్యక్షుడు ప్రకటించెను; అంతట జెనీవాలో ప్రయోగ విరమణ చర్చలు సాగించే పద్ధతికి రావలసిందని ఆయన రష్యన్లను పిలిచెను. 2) అట్టి పిలుపుకు అగత్యమేమని అంటారేమో వినండి. 1955–57 సంవత్సరాల సమయంలో అణుశక్తి సంచాలిత సాధనాల ప్రయోగం మీద ఆంక్ష కావలెనని రష్యన్లు గగ్గోలు చేసినారు. అందుకు సమాధానంగా, సరియైన తనిఖీకి అందరు కట్టుబడే పద్ధతిలో ప్రయోగవిరమణ సాధ్యమని అమెరికా అధ్యక్షుడు తెలియజేసెను. 3) రష్యన్లు తనిఖీకి సిద్ధపడుతున్నట్లు ప్రకటిస్తున్నారు. కనుక దానిమీద ఆధారపడి ఒక్కడుగు ముందుకు పోతే, నిరాయుధీకరణను త్రుటిలో సంభవ సాధ్యం చేయవచ్చును. 4) అమెరికన్లు కొన్ని ప్రయోగాలు మహా ప్రమాదకరమైనవనిగూడా విజ్ఞానులు చెప్పిరి; అందుకే అమెరికన్లు ప్రయోగాలను ఆపివేసిన రష్యనులు మరి ప్రయోగాలు సాగించరేమో. 5) అణుశక్తి సాధనాల ప్రయోగాన్ని ఇంతట ఆపకపోతే ఇతర రాజ్యాలు సైతం రంగంలోకి దుమికి పరిస్థితి విషమింప చేయగలవు. 6) అమెరికన్లవద్ద అన్నిరకాల అణుశక్తి సంచాలిత సాధనాల సంరక్షణ, దిబ్బతీయుటకు సరిపోయినన్ని వున్నవి; ఎటువంటివారితో సమానస్థాయిలో మాట్లాడవచ్చును. 7) నేటి సందిగ్ధస్థితిలో పునరుద్ధరించడానికి వ్యయమవుతుంది గాని స్టార్ట్ చేసినందువల్ల వాటి మూరకం క్షీణించదు. 8) అవసరమైతే, పరి రష్యాలను ధ్వంసం చేసే తాకత్తేంతశక్తి వీటిలో వున్నది. 9) ప్రయోగవిరమణవలన అమెరికాకు నష్టం లేదు. ఎంతో తక్కువ సాధనాలు అవసరమో అవన్నీ యిదివరకేగలవు. 10) ఇప్పుడున్న వాటికన్న 'మంచి' సాధనాలను చేయడం కోసం ప్రయోగాలింకా అవసరమని కొందరు విజ్ఞానులన్నారు. దానికి ప్రమాదం తక్కువగావుంటూ, లక్ష్యాన్ని ధ్వంసంచేసేది 'మంచి' సాధనం. ఇట్టి 'మంచి' సాధనాల కోసమని ఈ తరుణంలో సమాధానానికై దొరికిన అవకాశాన్ని జారవిడవడం అమెరికా ప్రభుత్వాని కిష్టంలేదు. 11) తనిఖీలకు ఒప్పుకున్న రష్యన్లు రహస్యంగా ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే ఎట్లా అనే భయం వున్నది. అమెరికా ప్రభుత్వం నిర్ధారించింది. కాని, అట్లా ఉల్లంఘించి రహస్యపాడగల ప్రయోగం కన్పించదు. కాగా, ప్రయోగ విరమణ అమెరికన్లవలెనే రష్యన్లూ తాంత్రికంగా తెలుసుకున్నారని అమెరికన్లు విశ్వసిస్తున్నారు. ఇతర రాజ్యాల చేతుల్లోకి అణుశక్తి సంచా—

—[illegible] పేజీలో



గుజరాత్ గవర్నరుగా మాజీమంత్రి శ్రీ మెహ్దీ

మాజీమంత్రి శ్రీ మెహ్దీ నవాజ్ జంగ్ బహదూర్, క్రొత్తగా ఏర్పడిన గుజరాత్ రాష్ట్ర గవర్నరుగా నియమితులైనారు. ప్రభుత్వోద్యోగిగా, మంత్రిగా, సంఘసేవకుడుగా శ్రీ మెహ్దీ అందరి గౌరవాభిమానాలకు పాత్రులైనవ్యక్తి. వయస్సు 66 సంవత్సరాలు.

ఇప్పటికి మన రాష్ట్రీయులైన శ్రీ వి. వి. గిరి, కుమారి పద్మజనాయుడు, శ్రీ నగేష్, బూర్గుల రామకృష్ణరావుగారలు గవర్నర్లుగా వుంటున్నారు. శ్రీ మెహ్దీ ఐదవవారు.

హైదరాబాదు లేఖ

నగర పాలక సంఘాల ఎన్నికల్లో తలెత్తుతున్న ఇత్తేహాదుల్ ముస్లిమీన్ సంస్థ!

హైదరాబాదు (సంస్థానం) లో అల్లకల్లోలానికి హింసాకాండకు కారకమై, పోలీసు చర్యతో చావుదెబ్బ తిన్నదని భావించబడిన ఇత్తేహాదుల్ ముస్లిమీన్ జూన్ లో జరుగనున్న హైదరాబాదు సికిందరాబాదు నగర పాలక సంఘాల ఎన్నికల్లో పోటీచేయనున్నదన్నవార్త ఎవరికైనా ఆశ్చర్యం కలిగించవచ్చును. కాని మన రాజధానిలో ఇటీవల ఏర్పడిన రాజకీయ వాతావరణం తెలిసిన వారికి మాత్రం ఆశ్చర్యం కలిగించదు.

రెండేళ్లక్రితం ఖాసిం రజ్వీని, శిక్షాకాలం పూర్తి అయినందున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదలచేసింది. ఇత్తేహాదుల్ ముస్లిమీన్ కు ఇతనే అధ్యక్షుడుగా వుంటూవున్నందున విడుదలకాగానే తన పూర్వ అనుచరులను కొందరిని పిలిచి అందులో ఒవాసీ అనే ఆయన్ను తనబదులు ఇత్తేహాద్ అధ్యక్షుడుగా నియమించి ఆ సంస్థను పునరుద్ధరించవలసిన బాధ్యత అతనిపైన వేసి, తాను పాకిస్తాన్ వెళ్లిపోయినాడు. ఒవాసీగారు ఆయన అనుచరులు చేస్తున్న విషప్రచారం కారణంగా ఆయన్ను మరియిద్దరిని ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద నిర్బంధంలో వుంచారు. మతబద్ధమైన రాజకీయ కార్యకలాపాలు కొనసాగించమని ప్రభుత్వానికి హామీయిచ్చిన అనంతరం ఆయన్ను విడుదలచేశారు. కాని బైటికి వచ్చిన వెంటనే మళ్లీ ముస్లిం ప్రజానీకాన్ని రెచ్చగొట్టే రాజకీయ కార్యకలాపాలను ప్రారంభించారు. నిరుడు హైదరాబాదు నగరపాలక సంఘానికి జరిగిన ఉపఎన్నికల్లో ఈ సంస్థ బలపరచిన అభ్యర్థులు ఇద్దరు, కాంగ్రెసు అభ్యర్థులను ఓడించారు. దీంతో వారి ధైర్యం ఎంతవరకు పోయిందంటే జూనులో జరుగనున్న క్రొత్తఎన్నికలలో అన్ని సీట్లకు, ఉభయనగరాలలోను పోటీచేస్తామని ప్రకటించారు. ఆ ప్రకటనతో అంతవరకు, నిద్రపోతున్న నగరకాంగ్రెసు నాయకులు ప్రభుత్వంవారు మేల్కొని ఇత్తేహాద్ ప్రమాదాన్ని ఎదుర్కొనే ఉపాయాలు ఆలోచించసాగారు. అధికార్లు తలచుకుంటే ఎన్నికల్లో గారడీచేయడం అంత కష్టమైనపని కాదేమో. నియోజకవర్గాల సరిహద్దులలో మార్పులు చేసి ప్రతికక్షియుల బలం కేంద్రీకృతమై వున్న జనం ఏ ఒక్క నియోజకవర్గంలోను అధిక సంఖ్యలో వుండకుండా చూడవచ్చును. ఇలాంటిదేదో ప్రస్తుతం హైదరాబాదు, సికిందరాబాదు నగరాలలో జరుగుతున్నదని తెలుస్తున్నది. ఇందువల్లనైతేనేం మరే కారణంచేతనైతేనేం ఈసారి ఎన్నికల్లో కాంగ్రెసు విజయం సాధించవచ్చును. కాని అంతమాత్రంచేత ఇత్తేహాద్ లేక ఆ పేరుతో బలపడుతున్న విచ్ఛిన్నకర శక్తులు అపజయం పొందుతాయనడానికి వీల్లేదు.

పూర్వపు హైదరాబాదు సైన్యాన్ని రద్దుచేయడం వల్లనైతేనేం, జాగీర్లు రద్దైపోవడం, ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధి మానిపోవడం ప్రభుత్వ కార్యాలయాలు మూసివేయడం వల్లనైతేనేం ముస్లిము జనాభాలో నిరుద్యోగం విపరీతంగా పెరిగింది. (మన రాజధాని జనాభాలో సగానికి సగం ముస్లింలు) అనివరతం పెంచన్నంగావున్న

—[illegible] పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

మంత్రులు

డాక్టరు గోపాలరెడ్డి

డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు 7 తేది నెల్లూరు వస్తున్నారు. 8 తేది బుచ్చిలో జరుగు వారి సోదరుడు స్వర్గీయ చంద్రశేఖరరెడ్డిగారి కుమార్తె వివాహానికి హాజరుకుదురు. వీరి కార్యక్రమ వివరం ఇంకా తెలియలేదు.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు 4 తేది గూడూరు వచ్చి, అచ్చటనుండి చిత్తూరు పోయి, తిరుపతి వగైరా ప్రదేశాలలో సంచరించి, 6 తేది నెల్లూరు చేరెదరు.

6 తేది సా. 4-30 గం. లకు వావిళ్లలోని శ్రీమతి పుచ్చలపల్లి సుబ్బమ్మ గ్రంథాలయానికి ప్రారంభోత్సవం జరిపెదరు.

7 తేది నెల్లూరులో పొన్నలూరు సోదరుల క్రొత్త సినిమాహాలు 'వాణీమహల్' కు ప్రారంభోత్సవం జరిపెదరు.

8 తేది నెల్లూరులో వుండి, 9 తేది ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదు పోయెదరు.

కావలి ఉపఎన్నిక

శ్రీ పుచ్చలపల్లి హరిశ్చంద్రారెడ్డిగారు మాకు యిలా వ్రాస్తున్నారు:-

"22-4-60 తేది 'జమీన్ రైతు' లో రాబోవు బై ఎలక్షనుకు సంబంధించి నేను శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారిని బలపరుస్తున్నానని వ్రాసినారు. నేను 5-4-60 తేది కావలితాలూకా పెద్దలను సమావేశపరచినది అన్ని వర్గాల వారికి సమ్మతమైన కాంగ్రెస్‌వాది నొకరిని పోటీలేకుండ తంపవలసిన అవసరమునుగూర్చి వారికి నచ్చచెప్పటకేగాని, ఎవరినిగూడా ప్రత్యేకముగా బలపరుచుటకుగాదు. ఈ బై ఎలక్షనుకు సంబంధించి నేను ఎవరిపేరు, ఎప్పుడు, ఎవరికి సూచించియుండలేదు. తాలూకా పెద్దలందరికి సమ్మతమైనవ్యక్తి ఎవరైనసరే, నాకూ సమ్మతమేనని ఆ ప్రస్తావన వచ్చినపుడెల్లను చెప్పుచునే వున్నాను. ఆసభలో శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారిపేరు సూచించబడింది గనుకనే, వారి అభ్యర్థిత్వమునకు నా సమ్మతినిగూడా చూపినాను. అంతేకాని ప్రత్యేకముగ శ్రీ దశరథరామరెడ్డిగారినే నేను బలపరుస్తున్నాననునది నిజంకాదు.

"కాంగ్రెస్ తరఫున సాధ్యమైనంతవరకు ఎవరినైన పోటీలేకుండ తంపవలెననే వుద్దేశ్యముతోనే నేను తాలూకాలోని అన్ని వర్గాలవారిని సమావేశపరచి చర్చించినది. తాలూకా మంచిని మనస్సులో పెట్టుకొనే యీ ప్రయత్నము చేసినానుకాని, కాంగ్రెస్ వారి వ్యవహారములలో నేను జోక్యము కల్పించుకొని వారు చేయవలసిన పనిని నేను చేయవలెనను వుద్దేశ్యముతో కాదు. అట్లు చేయుట కాంగ్రెస్ నాయకులకు యిష్టములేని ఎడల యీ ఎలక్షన్ బెడదలోనుండి నేను సంతోషముగ వైదొలగుచున్నాను.

"శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారు వ్యక్తిగతముగ మంచివారు, సమర్థులు, కావలసినంత పలుకుబడిగలవారని నేనొప్పుకుంటానుగాని, కావలి తాలూకాలో సంపదగల వారెవ్వరూ లేరనుటలో మీతో నేనేకీభవించలేను. ఆ అభిప్రాయము పొరపాటు అభిప్రాయమని, యీ విషయములో ఏ తాలూకాకంటె కూడ యీ తాలూకా తీసిపోలేదని తెలియజేస్తున్నాను. దేశ వివిధ కనివాసులైన వివిధ రాజకీయ పార్టీలవారి పరస్పర విరోధ వైఖరులు అన్నితాలూకాలకంటె యీ తాలూకాలోనే తక్కువని, తాలూకా అభివృద్ధికి సంబంధించి అన్ని వర్గములవారు ఐకమత్యం ప్రదర్శిస్తారని, యీ సుగుణం ప్రత్యేకముగ కావలి తాలూకాకే చెందివున్నదని, యిది మా తాలూకావారు గర్వించదగినదని, యితర తాలూకాల వారు నేర్చుకోదగినదని తెలుపుకొందునుగాక."

హరిశ్చంద్రారెడ్డిగారి జవాబుమీద చర్చించదలచుకోలేదు. అయితే వారి జవాబులో ప్రస్తావించిన రెండు విషయాలను గూర్చి మాత్రం మా అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాము.

హరిశ్చంద్రారెడ్డిగారు కాంగ్రెస్ నాయకులు సూచించే అభ్యర్థిని బలపరచుటకు సంసిద్ధంగా వున్నప్పుడు; అందులో అందరికీ అంగీకార యోగ్యుడైన కాంగ్రెస్ అభ్యర్థి నిర్ణయానికి వారు కృషిచేసినప్పుడు దాన్ని స్థానిక కాంగ్రెస్ వాదులు ఆక్షేపించడం న్యాయంగాదు. వారు తాలూకా అభివృద్ధి దృష్టితో యీ కృషికి పూనుకొన్నారేగాని, యిందులో వారి స్వార్థమేమీ లేదనేది స్పష్టమైన విషయం.

దశరథరామరెడ్డిగారు తప్ప, కావలి తాలూకాలో శాసనసభ్యులయ్యే అర్హతగల వ్యక్తి లేదని మేము వ్రాయలేదు. అలాంటి అభిప్రాయం మాకులేదు. పుచ్చలపల్లి వెంకారెడ్డిగారు కావప్పుడు అందరికి అంగీకారమైన అభ్యర్థి కావలిలో కనబడడని, వెంకారెడ్డి తప్పితే దశరథరామరెడ్డిగారే తగిన అభ్యర్థి అనే ఏకగ్రీవాభిప్రాయం కావలి కాంగ్రెస్ వాదులలో కనిపిస్తున్నదని గత వారం మేము వ్రాశాము. ఇదీ మేము ఒకరికి పదిమంది కావలివారి అభిప్రాయాలు స్వయంగా తెలుసుకొని వ్రాశామేగాని, నిరాధారంగా వెలిబుచ్చలేదు. ఇచ్చటనున్న అభ్యర్థులలో అధిక సంఖ్యాకుల అభిమానానికి ఎవరు పాత్రులనే ప్రశ్నేగాని, అర్హతున్నవారు కావలిలో లేరనిగాదు.

కావలివారి ఐక్యతనుగూర్చి హరిశ్చంద్రారెడ్డిగారు ప్రస్తావించారు. మేము కాంగ్రెస్ వాదులలో ఒకరికొకరికి సరిపడదన్నామేగాని, యితరుల విషయంగాదు. మేము వెలిబుచ్చిన అభిప్రాయం యదార్థమనే మా నమ్మకం. తాలూకా అభివృద్ధి కార్యాలకు సంబంధించి అందరిమధ్య ఐక్యతున్నదనే విషయంలో వివాదంలేదు. ఆ ఐక్యతే లేకుంటే మంత్రులను తమగ్రామం రప్పించుకుని కావలికాల్వ వాగ్దానాన్ని తీసుకోగలిగేవారుగాదు.

అందువల్ల హరిశ్చంద్రారెడ్డిగారు ఎవరో ఏమో అన్నారనిగాకుండా, వారు వెలిబుచ్చినట్లు తాలూకా మంచి దృష్ట్యానే, అభ్యర్థి నిర్ణయంలో ఏకాభిప్రాయాన్ని సాధించి, కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి దోహదమీయవలసిందిగా కోరుతున్నాము.

◆ ◆ ◆

గతవారం మేము ప్రకటించినట్లు ప్రజాపార్టీ నాయకుడు శ్రీ గొర్రెపాటి విశ్వనాథం గారు [illegible] యదార్థమేనని, అది వారు న్యాయవాద సంఘ అధ్యక్షులు శ్రీ [illegible] సత్యనారాయణగారికి వ్రాశారని తెలుస్తున్నది. శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారి అభ్యర్థిత్వాన్ని తిరస్కరించిన కావలి ముఖ్యుల సమావేశానికి అధ్యక్షత వహించింది శ్రీ సత్యనారాయణగారే కాబట్టి, ప్రజాపార్టీ పోటీచేసే శక్తి వుండదనే భావించబడుతున్నది. అంతవరకు సంతోషం.

◆ ◆ ◆

కాంగ్రెస్ అభ్యర్థి విషయంలో తుదినిర్ణయం యింకా ప్రకటింపబడలేదు. దీనివల్ల అనవసర ఆశలు, పుకార్లు కొందరిలో ప్రవేశించ అవకాశముంటవి. అందువల్ల వెంటనే ప్రకటించడం అవసరం. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారుమాత్రం అభ్యర్థి నిర్ణయంలో స్వేచ్ఛనేగాకుండా, ఆ అభ్యర్థిని ఎన్నికగావించుకునే బాధ్యతనుగూడా కావలివారికే వదిలారట. కావలికాల్వ వాగ్దానానంతరం తమ తుదినిర్ణయాన్ని చెప్తానన్నారట కావలి పెద్దలు కొందరు. ఆ నిర్ణయమేమిటో తెలియదు. 5 తేది నిర్ణయం, యిప్పటి నిర్ణయమూ భిన్నంగా వుండబోవని భావించవచ్చునేమో!

ఇక కాంగ్రెసుఅభ్యర్థికి పోటీగా నిల్చే అభ్యర్థికి కావలసిన డబ్బు ఖర్చుచేసేవారు వుంటే వుండవచ్చుగాని అభ్యర్థిమాత్రం దొరకడం లేదని ఒకరు వ్రాస్తున్నారు. కాంగ్రెసుకు వ్యతిరేకంగా పోటీచేయాలనే పిచ్చి వూహ ఎవరికైనావున్నా, 23 తేది తర్వాత, ముందుకొచ్చే వారెవరూ వుండబోరు.

వీధినబడిన నెల్లూరు మునిసిపల్ వ్యవహారాలు

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు వదలిపెట్టిన నాలుగుమాసాలకే, నెల్లూరు మునిసిపాలిటీ గబ్బుపట్టింది. నెల్లూరు మునిసిపాలిటీ పుట్టిన తర్వాత, సభ్యుల గలభాతో, నిర్వహించలేక సమావేశాన్ని వాయిదావేయడం యిప్పటికి జరగలేదు. మొన్న 27 తేది జరిగింది.

పాతఛేర్మన్ యింటిలోని మునిసిపాలిటీ టెలిఫోను విషయంలో వచ్చిన తర్జనభర్జనలు యీ పరిస్థితికి దారితీసినవి. ఇది విచారకరమైన విషయం.

కాంగ్రెస్‌పార్టీ సభ్యులలో ఐక్యతలోపించింది. ప్రతిపక్షాన్ని ఎదుర్కోవాలనే పట్టుదల వ్యర్థమైంది. సమావేశానికి సకాలంలో రావాలనే శ్రద్ధగూడా లేకుండాపోయింది. వీటన్నిటికిమించి ఛేర్మన్‌లో బిగువులేకుండా పోతున్నది. వీటి పర్యవసానంగా ప్రతిపక్ష సభ్యులు పాలకవర్గాన్ని ఆడిస్తున్నారు. దీనివల్ల సుబ్బారెడ్డిగారి హయాంలో నెల్లూరు కౌన్సిలుకు ఎంతటి ప్రతిష్ఠ గౌరవం చేకూరినవో, నేడు అంత అప్రతిష్ఠ కలుగుతున్నది. దీని విషయమై యీ దఫా వచ్చినపుడు శ్రీ సుబ్బారెడ్డిగారు కౌన్సిల్ కాంగ్రెస్ సభ్యులను సమావేశపరచి, కట్టుదిట్టమైన ఏర్పాటుచేయవలసి వున్నది.

టెలిఫోను సంబంధించి యింత రభసకు అవకాశమివ్వడం శోచనీయం. ఛేర్మన్‌గా సుబ్బారెడ్డిగారు రాజీనామా యిచ్చిన వెంటనే, అది స్వంత టెలిఫోనుగా మార్చుకొనవలసింది. ఆజెండాలో యీప్రశ్న వున్నదని తెలిసినపుడైనా, శ్రీ వెంకయ్య ప్రభృతులు మేల్కొనవలసింది. ఇంత స్వల్ప విషయానికి మంత్రిగా వున్నస్థితిలో వున్న శ్రీ సుబ్బారెడ్డిగారి పేరును రచ్చకు లేవడం వుచితంగాదు. ఇప్పుడైనా యీ విషయంలో తగినవిధంగా వ్యవహరించగలరని ఆశిస్తాము.

భారత సేవక్ సమాజ్

మే 10 తేదినుండి 20 తేదివరకు ప్రత్తి వారి సత్రంలో జరుగు ఆర్గనైజర్ల ట్రెయినింగ్ క్యాంపులో 30 మంది చేరుటకు, 15 మంది సంఘ సేవకులకు స్థానం కలదని, వుచిత భోజన వసతులు, ప్రయాణఖర్చులక్రింద రెండు రూపాయలు యివ్వబడునని, 3 తేది లోపల దరఖాస్తులు పంపుకోమని; మే 25 నుండి జూన్ 15 తేది వరకు కాలేజి విద్యార్థులకు పలుచోటులలో; విద్యార్థినులకు రామాయపట్నంలో క్యాంపులు జరుగునని; మే 10 లోగా దరఖాస్తులు పంపుకోవలెనని కోరుతున్నారు. వివరాలకు - దరఖాస్తులకు: తిరుమూరు కృష్ణారెడ్డి, కన్వీనర్, చెన్నపల్లి పాలెం, కోదూరు పోస్టు (వయా) స్టోన్ హౌస్ పేట (నెల్లూరు).

భారత-అమెరికా మిత్రమండలి

నెల్లూరు భారత-అమెరికా మిత్రమండలి ఆధ్వర్యాన, 4-5-60 తేది సా. 5-30 గంటలకు, పురమందిరంలో, మద్రాసులోని అమెరికా కాన్సల్ జనరల్ థామస్ డబ్ల్యు సైమన్సు "1960 లో భారత అమెరికా సంబంధాలు" ను గూర్చి ప్రసంగింతురు. శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు అధ్యక్షత వహింతురు. అందరూ పాల్గొనవలసిందిగా కార్యదర్శి శ్రీ వల్లి సుబ్బారావుగారి ఆహ్వానం.

కాశీచెంచు చిత్రపటం

సుప్రసిద్ధ నటులు స్వర్గీయ కాశీ చెంచు సుబ్రహ్మణ్యంగారి చిత్రపటాన్ని, 3 తేది సా|| 6 గంటలకు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు పురమందిరంలో ఆవిష్కరింతురని, శ్రీ కొమ్మలూరు శివరామయ్యగారు అధ్యక్షత వహింతురని, అందరిని ఆహ్వానిస్తున్నారు సింహపురి కళాసమితి అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ పి. వేణుగోపాలరెడ్డి, శ్రీ డి. జానకిరామమూర్తిగారలు.

పుష్పపల్లకి

1-5-60 తేది రాత్రి 9-30 గంటలకు తల్పగిరి రంగనాథస్వామికి పుష్పపల్లకి వుత్సవం జరుగుతుందట. భక్తులు దర్శించవచ్చును.

నెల్లూరు బజారు

పాత మొలగొలుకులు	పుట్టి	385- 0-0
క్రొత్తవి	,,	355- 0-0
,, పల్లెలలో		350- 0-0
బంగారు-వెండి		
బంగారు పవను		90- 0-0
పవరెత్తు బంగారు		88- 0-0
వెండి తులం 1.కి		2- 3-0

ధాన్యం టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, కోవూరు తా|| వవ్వేరు గ్రామంలోవుండు శ్రీ చెన్నకేశవస్వామివారి దేవస్థానం తా|| మొలగొలుకుల ధాన్యమును సుమారు 5 పుట్లును కొనుగోలుచేయుటకుగా టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 6-5-60 తేది సా|| 4-30 గం|| వరకు తీసుకోబడును. టెండరుపెట్టువారు కొనుగోలు చేయదలచిన ప్రతిపుట్టి 1.కి రూ. 100/-లు వంతున ధరావతు చెల్లించవలెను. మిగత షరతులను దేవస్థానము ధర్మకర్తవారి వద్దనుండి తెలిసికొనవచ్చును. టెండర్లను ఆసిస్టెంటు కమీషనరు వారి వుత్తర్వులమేరకు ఖాయపరచబడును.

—వవ్వేటి శ్రీనివాసమూర్తి,
హెరిడిటరీ ధర్మకర్త, వవ్వేరు.

ధాన్యం టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, కోవూరు తా|| వవ్వేరు గ్రామంలోవుండు శ్రీ త్రిపురాంతకస్వామి వారి దేవస్థానం తా|| మొలగొలుకుల ధాన్యమును సుమారు 5 పుట్లను కొనుగోలు చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 6-5-60 తేది సా|| 4-30 గం|| వరకు తీసుకోబడును. టెండరు పెట్టువారు కొనుగోలు చేయు ప్రతిపుట్టి 1.కి రూ. 100/-లు ధరావతు చెల్లించవలెను. మిగత షరతులను దేవస్థానం ధర్మకర్తవారి వద్దనుండి తెలిసికొనవచ్చును. టెండర్లను ఆసిస్టెంటు కమీషనరు వారి వుత్తర్వులమేరకు ఖాయపరచబడును.

—వవ్వేటి శ్రీనివాసమూర్తి,
హెరిడిటరీ ధర్మకర్త, వవ్వేరు.



శతవృద్ధమాత శ్రీమతి సీతమ్మను మేనాలో సభాస్థలికి మోసుకొని వస్తున్న శ్రీ బాలకృష్ణారెడ్డి ప్రభృతులు.



మాతృపూజ సందర్భంలో కవితాగోష్ఠికి హాజరయి బాలకృష్ణారెడ్డిగారిచే సత్కరింపబడిన కవులు, పండితులు.

భద్రాద్రివలె ఇదీ ఒక దివ్యక్షేత్రం

'ఇంతటి మంచిపద్ధతులలో, ఇంతటి సుశిక్షణతో, ఇంతటి దక్షతతో నిర్వహింపబడే హాస్టలు నభూతో నభవిష్యతి' -శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య

—o—

వాకాడుహాస్టల్ వార్షికోత్సవం: బాలకృష్ణారెడ్డిగారి మాతృపూజ

"...ఒకరోజున ఒక విద్యార్థి మూర్ఛ అనుకుంటూ నడువలేకుండుట గమనించి విచారించగా తనకు రెండురోజులనుంచి ఆహారము లేదని, ఆకలిగావున్నదని బిగ్గరగా ఏడ్వసాగెను. నా హృదయం కంపించిపోయింది. ఆనాటి ఆ సంఘటన యీనాటికీ కన్నుల కట్టినట్లుంటుంది......ఆనాటినుండి యోచించాను – ఇట్టివారికొరకు చిన్న భోజన వసతి గృహం ఏర్పాటుచేయగలిగితే బాగుండునని.

"...ఎవరివద్దకు వెళ్ళి అడిగినా 'మేమేమి చేయగలము?' అనిరి. చిన్న చిన్న చందాలు చేయించి వారపు చందాలుగా యింటింట పెట్టించి ప్రయత్నించితిని. పిల్లలచేరాట్నము వడకించి తద్వారా కొంతసొమ్ము సంపాదింప ప్రయత్నించితిని. మైకా చీల్పించితిని. ఈ సంస్థ నిర్వహణకై ప్రయత్నించని పని, విఫలముగాని పనిలేదు. ...సంస్థ నిర్వహణకై ఎన్నోవిధముల ప్రయత్నించడము, ఎంతో మందిని చూడడము, ప్రయోజనం లేకపోవడము, నా కుటుంబంలోనివారు నన్ను నిందించడము, అనుమానించడము జరిగినది. కొంతమంది పెద్దలవద్ద యీ నిమిత్తమై నిరసనవ్రతంకూడా చేయవలసి వచ్చినది.

"...ప్రతిదినమూ శ్రమపడి సంపాదించితిరో, అప్పుచేసిరో, ఏపూట కాపూట జరుపవలసివచ్చేదిప్పుడినది. ఒకనాటి సాయంకాలం ఆ పూటకు ఎంతప్రయత్నించినా ఏమియుదొరకలేదు. ఆ స్థితిని మరచున్నది. హాస్టలులోనిపిల్లలు వంటయిల్లుచూచి తమకు రాత్రి భోజనము లేదని గుసగుసలాడుకొనుచున్నారు. తల్లిదండ్రుల వద్దనున్న పిల్లలను చదువు చెప్పించెదనని తీసుకవచ్చి పస్తుపెడుతున్నానే అని హృదయంలో బాధపడుచు, చేయునదిలేక, కడకు కన్నీరు పెట్టుకొను పరిస్థితిలో నుండగా, విద్యార్థులలో పెద్దయ్య అను విద్యార్థి నావద్దకువచ్చి 'సార్! మీరు దుఃఖపడవద్దు. పస్తులుండడం మాకు యిండ్లవద్ద వాడుకే–యీరోజు మేము సంతోషంగా పస్తుండగలము. ఇందుకై మీరుదుఃఖపడడము మాకు బాధగ వున్నది' అని చెప్పినమాటలు గొంతుమట్టుమీద కత్తిపోటువున్నట్లు నన్నింకను కలవరపెట్ట సాగినవి. ఇంతలో పోస్టుమ్యాన్ లేబరు కమీషనరువద్ద నుండి వచ్చిన ఒక కవరిచ్చాడు. అందులో ఆరుమంది పిల్లలకు విద్యార్థి ఒకనికి యాభైరూపాయల చొప్పున మూడువందల రూపాయలు మంజూరు కాబడినట్లున్నూ, అందులో కొంతసొమ్ము వెంటనే తెచ్చుకోవచ్చునట్లుగను వుత్తరువుండినది. ఆ పరిస్థితులలో నాకీ వుత్తరువు ఎంత ఆనందాన్ని చేకూర్చియుంటుందో మీరే వూహించుకోగలరు. వెంటనే ఆ వుత్తరువును నా మిత్రులకు చూపించి బియ్యము తెచ్చి విద్యార్థులు పస్తులేకుండ చేయగల్గితిని."



మాతృపూజలో పాల్గొని ప్రసంగించిన కవయిత్రి శ్రీమతి కొలకుల సావిత్రి

ఇరవైరెండేళ్ళ వాకాడుహాస్టలు అభ్యుదయ చరిత్రను సింహావలోకనం చేస్తూ దాని స్థాపకుడు, నిర్వాహకుడు శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారు పైవిధముగా ఒకొక్క సంఘటనను చదువుతూవుంటే, యీనాటి మహోన్నతస్థితికి దాని ఎంతగా శ్రమించవలసి వచ్చిందో, ఎన్నికష్టాలను ఎదుర్కొనవలసి వచ్చిందో బోధపడుతుంది. యీ హాస్టలు చరిత్ర ప్రతిఒక్కరిని పులకరింపచేస్తుంది.

వాకాడు హాస్టలు 1938 సంవత్సరం జూలై 1 తేది 15 మంది విద్యార్థులతో ప్రారంభించబడింది. ఈనాడు 750 మంది విద్యార్థులతో అలరారుతూ, 22వ వార్షికోత్సవాన్ని మొన్న 20 తేది ఘనంగా జరుపుకున్నది. జిల్లాలోని ముఖ్యులైన కవులు, పండితులు, రాజకీయవాదులు, పత్రికా రచయితలు, అధికారులేగాక; 'ఆంధ్రపత్రిక' సంపాదకుడు నీలంరాజు వెంకటశేషయ్య ప్రభృతులు యీ మహోత్సవంలో పాల్గొన్నారు.

మాతృపూజ

బాలకృష్ణారెడ్డిగారు ఆనాటి వుదయం 100 సంవత్సరాలు నిండిన తన మాతృమూర్తి శ్రీమతి సీతమ్మకు పూజజరిపారు. ప్రొద్దుటే సీతమ్మగారి ఆయురారోగ్యాభివృద్ధికి శివాలయంలో పూజలు జరుపబడినవి. అప్పుడు నుండి పూలతో రమ్యంగా అలంకరించబడిన మేనాలో ఆమెను కొడుకులు బంధువులు సభాస్థలికి మోసుకొనివచ్చారు.

బాలికల హాస్టలులో జరిగిన సభలో శ్రీ బాలకృష్ణారెడ్డి దంపతులు వేదోక్తంగా ఆమెకు పాదపూజ జరిపారు. వయసుతో వంగిపోయిన ఆ శతవృద్ధ మెడను పూలమాలలతో నింపారు.

ఈ సందర్భంలో బాలకృష్ణారెడ్డిగారు కవితాగోష్ఠి జరిపారు. శ్రీ పైడా సుబ్బరామయ్యశ్రేష్ఠిగారు అధ్యక్షత వహించారు. శ్రీ మనుబోలు కోదండరామరెడ్డిగారు కవులను పరిచయంచేశారు. జిల్లానుండి విచ్చేసిన శ్రీయుతులు మోచర్ల రామకృష్ణయ్య, దీపాల పిచ్చయ్యశాస్త్రి దశిక వెంకటకృష్ణమూర్తి, ఎల్. యస్. కృష్ణమూర్తి, షేక్ దావూద్, శ్రీమతి కొలకుల సావిత్రి, బడి సుబ్బారెడ్డి, ఆకిలి మల్లికార్జునయ్య, దువ్వూరు రామలింగారెడ్డి, బాగపార్థ్య, నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి ప్రభృతులు పద్యము హంజలిచే సీతమ్మను అర్చించి, బాలకృష్ణారెడ్డిగారిని కీర్తించారు. ఈ సందర్భంలో శ్రీమతి సావిత్రి గారు మాతృపూజ ప్రాశస్త్యాన్ని [illegible] లేదని, [illegible] తల్లి [illegible] [illegible] తల్లి [illegible] [illegible]. శ్రీ రాముడు [illegible] [illegible] ఆదిపురుషుడని, బాలకృష్ణారెడ్డిగారు ఆదర్శప్రాయమైన పద్ధతిలో మాతృపూజ జరుపుకున్నారని ప్రశంసించారు.



వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తున్న శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య

బాలకృష్ణారెడ్డిగారు వచ్చిన కవిపండితులను శాలువలతో, అన్నమాట తన మాటలో ఘనంగా సత్కరించారు. ఈపూజా కార్యక్రమ సందర్భంలో తన బంధువుల నుండి వచ్చిన చదివింపుల మొత్తాన్ని హైస్కూలుకిచ్చి తెలివిగల పేదబాలురకు స్కాలర్‌షిప్పుకు యీ మొత్తాన్ని వినియోగించవలసిందిగా చెప్పి తన పరోపకారాన్ని ప్రకటించుకున్నారు.

బాలకృష్ణారెడ్డిగారు 'మాతమ్మ సీతమ్మ' అంటూ ఎంతో ఆప్యాయతతో పిలుస్తూ, ఆమె వాత్సల్యాన్ని, హాస్టలు నిర్వహణలో ఆమె చేయూతను స్మరిస్తూ, చెప్పిన మాటలు సదస్యుల హృదయాలను [illegible].

వార్షికోత్సవం

సాయంకాలం పరిషత్తు వుపాధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డిగారు [illegible] [illegible] హాస్టలు వార్షికోత్సవ కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా కలెక్టరు శ్రీ [illegible] వెంకటరామనాయుడుగారు అధ్యక్షతవహించారు.

'ఆంధ్రపత్రిక' సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్యగారు "శేషా, అభినందనం చేశాను" అంటూ ప్రసంగం ప్రారంభించారు. "ఈ సంస్థ [illegible] నిర్వాహకులను [illegible], పరిచయం [illegible] నా రాకముందు ఏమేమో ఊహించాను. అధి

—రెండ 11 వ పేజీలో

నెల్లూరు సబు కోర్టులో

O. S. No. 32 of 1959.

శేగాల లక్ష్మీనరసారెడ్డి —వాది.

(1) మారంరెడ్డి చిన్న రాఘవరెడ్డి వగైరా —ప్రతివాదులు.

యీ నెంబరున 2, 8, 9 to 12, 15 to 16 ప్రతివాదులకు యెన్నిసార్లు యత్నించినను దావా నోటీసులు పోయినను జారీచేసుకొనక వృధా కాలయాపన చేయుచున్నారు. గాన సదరు ప్రతివాదులకు పత్రికలో ప్రకటించుటద్వారా దావానోటీసులు జారీ కాగలందులకు గాను 15-6-60 తేదీకి వాయిదా వేసి యున్నారు గాన సదరు వాయిదా మేరకు పై ప్రతివాదులు తమ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల ఏకపక్షముగా తీర్మానించబడునని యిందు మూలకముగ తెలుపడమైనది.

—ఆర్. దశరథరామరెడ్డి,
వాది అడ్వకేటు.

(2) పన్నపురెడ్డి సుబ్బరామిరెడ్డి
(8) పన్నపురెడ్డి దశరథరామిరెడ్డి
(9) పన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి
(10) మారంరెడ్డి రఘునాథరెడ్డి
(11) మారంరెడ్డి ద్వారకనాథరెడ్డి
(10 to 11 ప్రతివాదులు మైనర్లు అయినందున గార్డియన్ తల్లి మారంరెడ్డి యశోదమ్మ.)
(12) మారంరెడ్డి కౌసల్యమ్మ
(15) మారంరెడ్డి రాజేంద్రనాథ్
(16) మారంరెడ్డి వెంకటేశ్వర్లు
(15 to 16 ప్రతివాదులు మైనర్లు అయినందున గార్డియన్ తల్లి మారంరెడ్డి సుగుణమ్మ.)

—ఆర్. దశరథరామరెడ్డి,
వాది అడ్వకేటు.

కావలి డి॥ ము॥ కోర్టులో

O. S. 49 of 60. I. A. 532 of 60.

కోమాకి వెంకటేశులు వగైరాలు —వాదులు.

కోడూరు తిరిపాలు వగైరాలు ... —ప్రతివాదులు.

యీ నెంబరున వాదులు యిచ్చుపట్లనుజరా కట్టుపుపాశెం పట్టపు వాళ్ళ అందరికిన్ని వాదులు యీ నెంబరు దావా వ్యవహరించుటకు గాను వాదులుకోరి పిటీషన్ దాఖలు చేసినందుకు నోటీసు నిమిత్తం 28-5-60 తేదీకి వాయిదా వేయబడియున్నది. వాయిదా నాడు పగలు 10 గం॥కు పై కోర్టుకు హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలయును.

— కె. కోదండరామరెడ్డి,
వాదుల అడ్వకేటు.

కావలి డి॥ ము॥ కోర్టులో

O. S. 49 of 60. I. A. 533 of 60.

కోమాకి వెంకటేశులు వగైరాలు —వాదులు.

కోడూరు తిరిపాలు వగైరాలు ... —ప్రతివాదులు.

యీ నెంబరు ప్రతివాదులు జువ్వలదిన్నె మజరా కట్టుపుపాశెం పట్టపువాళ్లు అందరికిన్ని ప్రతివాదులు యీ నెంబరు దావా వ్యవహరించుటకుగాను వాదులుకోరి పిటీషన్ దాఖలు చేసినందుకు నోటీసు నిమిత్తము 28-5-60 తేదీకి వాయిదా వేయబడి యున్నది. వాయిదానాడు పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోవలయును.

— కె. కోదండరామరెడ్డి,
వాదుల అడ్వకేటు

ఇతరకార్యక్రమాలు

(3-వ పేజీ తరువాయి)

తిరుపతిరెడ్డిగారల చిత్రపటాలను పంచాయతీ అధ్యక్షులు శ్రీ శేమిరెడ్డి అయ్యపరెడ్డి ఆవిష్కరించారు.

శ్రీ కేసరి వెంకట్రామయ్య వందన సమర్పణం చేశారు.

కావలిక్లాకు ప్రారంభోత్సవం

ముఖ్యమంత్రి అధ్యక్షత వహించిన కావలి రైతు మహాసభలోనే కొత్తగా మంజూరైన కావలి ప్రీ-ఎక్స్‌టెన్షన్ బ్లాకుకు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నూకల నరోత్తమ రెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ నరోత్తమరెడ్డిగారు మాట్లాడుతూ, కుడియెడమల భేదంతో మెట్టదేశం వెనుకబడి వుందనీ, కాని తమప్రాంతం అభివృద్ధి చెందాలని ఆ ప్రాంతీయులు కోరడం సహజమేననీ, కావలి తాలూకా పట్లజలకొర్క న్యాయమైనదనీ చెప్పూ, కావలి కాల్వకు సంబంధించి వారికర పునవకాశ్తా పుత్యకొని దానిని సాధించుటకు తాను కృషిచేస్తానని హామీయిచ్చారు.

మొదట కావలి పంచాయతీ అధ్యక్షులు శ్రీ శేమిరెడ్డి అయ్యపరెడ్డి మంత్రులకు, కాంగ్రెసు అధ్యక్షులకు స్వాగతం చెప్పారు.

కావలి న్యాయవాదుల సన్మానం

కావలి బార్ అసోసియేషన్ వారు, ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, మంత్రులు శ్రీ అల్లూరు సత్యనారాయణరాజు, శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నూకల నరోత్తమరెడ్డి గారలను ఘనంగా సత్కరించారు. కావలి కాల్వను మంజూరు చేయాలనీ, సబ్ కోర్టును శాశ్వతీకరించాలనీ, బార్ అసోసియేషన్‌కు తగిన భవనం ఏర్పరచాలని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రామగిరి రామమూర్తి మంత్రిలను కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య గారు సమాధానమిస్తూ, వారి కోర్కెలన్నీ సానుభూతితో పరిశీలించబడగలవని చెప్పారు.

శ్రీ కేసరి వెంకట్రామయ్య గారు వందన సమర్పణం చేశారు.

దేవిరెడ్డి కోదండరామరెడ్డిగారి నివేదిక

కావలి రైతుసంఘం తరఫున శ్రీ దేవిరెడ్డి కోదండరామరెడ్డి, ఎంతో కులంపుగా కావలి కనుపూరు కాల్వల స్కీమును, సాగర్జున సాగర్ కుడికాల్వను తీరాపేరులో కలిపి ఆనులు జరగవచ్చునో చక్కని వివరాలతో గూడిన ఒక మెమోరాండమును మంత్రులకూ, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులకూ సమర్పించారు. —మా. వి.

కావలికాల్వ

(3 వ పేజీ తరువాయి)

రైతాంగం ఏకీభవించలేదు. తీర్వ జాస్తి, శివాయిజమా, సాగుకు లాయకైన బంజర్లు వగైరాలన్నిటిని లెక్కకు తీసుకున్నపుడు ప్రస్తుతం 39 వేల ఎకరాల ఆయకట్టు కలదని వారభిప్రాయం. పక్షం రోజులలోగా ఆయకట్టు వివరాలు సేకరించి పంపమని సుబ్బారెడ్డి గారు కలెక్టరును కోరారు.

ప్రతి మూడేళ్లకు కావలితాలూకా క్షామానికి గురియౌతున్నదని కలెక్టరు శ్రీ బేగ్ వివరించారు. —మా. వి.

హైదరాబాదు లేఖ

(5-వ పేజీ తరువాయి)

యెన్నో కుటుంబాలు ఈనాడు దారిద్ర్యంతో అల్లల్లాడిపోతున్నాయి. కుటుంబాలన్నీ బతికి తీవనంకోసం హేయమైన వృత్తులను అవలంభించవలసిన ఆవశ్యకత రాడా దాలామందికి కలిగింది. దీనికి రాజకీయంగా మహా హాస్తిగా వచ్చిన మార్పులే కారణం కాని ఏ ఒక్క వ్యక్తి, లేక సంస్థబాధ్యులు కారని వేరే చెప్ప నక్కరలేదు. కాని తరువాత పరిపాలనా బాధ్యత చేబట్టిన కాంగ్రెసుసంస్థ ఈ నిరుద్యోగ జనాభాకు పనులు కల్పించి వారి దారిద్ర్య భారాన్ని తొలగించే యత్నం చిత్తశుద్ధితో చేసిఉంటే, ఈనాడు ముస్లింలంతా రాజకీయంగా మిగతావారితో వేరుపడి ఉండవలసినస్థితి ఏర్పడేది కాదేమో.

ముస్లింప్రజలను ఇత్తెహాద్‌లాంటి మతమూఢత్వానికి చెందిన శక్తుల ప్రభావంనుంచి తప్పించడానికి కొంత ప్రయత్నం కాంగ్రెసు చేసినమాట నిజమే. కాని అందుకు వారు యెన్నుకున్న కార్యకర్తలు సరియైనవారు కాకపోవడంతో ఆ యత్నం సఫలం కాలేదు. ముస్లింప్రజలను ఏమాత్రం ప్రభావితంచేయలేని అవకాశవాద వ్యక్తులద్వారా పని ప్రారంభించినప్పుడు ఫలితం మరో విధంగా ఉండదు.

మూడు సంవత్సరాలనుండి నగరంలో చిన్న పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగాన్ని కాస్తాం కల్పించాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నా, కాని ఇంతవరకు ఏమీ జరగలేదు. ఈ సంవత్సరంలో బడ్జెటులో పరిశ్రమల ఇందుకోసం కేటాయించారు. కాని వీటితో నిస్పృహంగా ఏం చేయబోతున్నారో తెలియదు.

హైదరాబాదు సైనికదళాన్ని రద్దుచేసినప్పుడు దాని సైనికులకు జీతనోపాధి కోసం 30 లక్షల రూపాయలను భారతప్రభుత్వం యిచ్చింది. ఈ డబ్బు తా కొందరు రాజకీయ కక్షలు వారి భృత్యులు కలిసి ఎవరికీ ఉపయోగపడకుండా కాజేశారు. ఇలాంటి ప్రమాదం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వము శ్రద్ధ వహించాలి.

— మా రాజకీయ విలేకరి.

ఇదీ లోకవృత్తం

(5వ పేజీ తరువాయి)

లిక సాధనాలు పోరాదని పుభయులకోర్కె. ముఖ్యంగా చైనా ఇండియాకు తొంబదికోట్ల మందికి ప్రయోగవిరమణ కావలెనని చిత్తశుద్ధిని రష్యన్లు ప్రదర్శిస్తున్నారని అమెరికన్లకు గట్టిగా తోచింది.

ఆఖరుకు తెలుపు తెలుపే, నలుపు నలుపేనా?

◆ ◆ ◆

ఇట్లావుండగా జలాంతర్గాములయందు అణుశక్తిని చైనా ప్రవేశపెట్టిందని వెల్లడియైనది. తమ శక్తియుంకటిదని తెల్పడానికే కాబోలు చైనా ప్రధానమంత్రియే రంగూను లో బర్మా ప్రధానితో ముచ్చటించేసమయంలో ఈసంగతిని తెల్పినాడు. అందుకనే కాబోలు అణుశక్తి సంచాలిత నూరణసాధన ప్రయోగవిరమణకు రష్యా తహతహ పడుతూవుందేమో! ప్రపంచ రాజకీయాలతీరే అంత!

◆ ◆ ◆

రష్యన్ల వలనే అమెరికన్లుసైతం ప్రెంచి వారికి అణుశక్తిని శాంతియుతకార్యాల కోసం వినియోగించే పద్ధతికి సంబంధించిన వివరాలను తెల్పడానికి అంగీకరించారు. శాంతియుత కార్యాలకోసం అణుశక్తిని ఉపయోగించవలెననే ప్రతిపాదన ప్రప్రథమంగా చేసింది అమెరికా అధ్యక్షుడే.

—— (18-4-60)

పంచాంగం

ఏప్రిల్ 26 తేదీ మొదలు మే నెల 25 తేదీవరకు వైశాఖమాసము.

వృష్టి, అర్ఘ, అరిష్ట

సామాన్య ప్రాథమికవృష్టి. 5 మంగళవారములు వచ్చినవి. జనులకు భయము. ధరలు అధికము.

భరణికార్తె

ఏప్రిల్ 26 తేది రాత్రి 2-49 గంటలకు భరణికార్తె ప్రవేశం.

శంకర జయంతి

ఏప్రిల్ 30 తేదీ శంకర జయంతి.

ఏప్రిలు తిథులు

30 శని	చవితి	ఉ 7-49 గం.వ.

మేనెల తిథులు

1 ఆది	పంచమి	ఉ 9-34 గం.వ.
2 సోమ	షష్ఠి	ఉ 11-24 గం.వ.
3 మంగళ	సప్తమి	మ 1-1 గం.వ.
4 బుధ	అష్టమి	మ 2-2 గం.వ.
5 గురు	నవమి	మ 3-21 గం.వ.
6 శుక్ర	దశమి	మ 3-55 గం.వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

మాగాణి భూమి అమ్మబడును

కొదవలూరు రైలు సమీపమునవున్న కొత్త వంగల్లుపేలాలలో యుండు 8½ ఎకరముల ఒకేప్లాటు రెండుపంటలు పండే మాగాణిభూమిని విక్రయించదలచినాము.

వివరములకు:-

కోకా గోవిందరావు,
సంతపేట—నెల్లూరు

నెల్లూరు సబ్‌జడ్జివారి కోర్టులో

స్మాలు కా. 54/1960 నం.

అరిగెల సుబ్బరామయ్య —వాది.

పట్నం పద్మనాభయ్య } —ప్రతివాది.
పురఫ్ పి. షి. నాబ్

ప్రతివాదికి దావానోటీసు:- వాది పేరటికి ప్రతివాది 20-1-1959 తేదీన రూ. 500/-లకు నెల 1-కి 100-కి రూ. 0-8-0 ల వడ్డీతో ఇచ్చి వ్రాయించియిచ్చిన ప్రానోటునుబట్టి రూ. 534-8-0 లకు యీ వాది దావా తెచ్చివున్నాడు. ప్రతివాది ఆక్షేపణ చెప్పుకొనుటకు గాను 23-6-60 తేదీకి వాయిదా వేసివున్నది.

—యస్. పి. అర్. విఠల్‌రావు,
వాదిఅడ్వకేటు.



సాహిత్యమీమాంస ***

కోమటి సెట్టియా? శెట్టియా?

శ్రీ నేలటూరు రామదాసయ్యంగారు
యం. ఏ., యల్. టి.

ఈపరీక్షకే అవకాశము లేదు. ఏలన తెనుగునకు వర్ణములు ముప్పదియారు అని చిన్నయసూరి బాలవ్యాకరణమున 'య,ర,ల, వ,శ,ష,స,హ' సూ. 3. అని సకారము మాత్రమే (అచ్చ) వర్ణసమామ్నాయమున కలిపెను. 'శష'ల పఠింపలేదు. మఱియు 'శష'లు సంస్కృతసమంబులను గూడి తెలుగున (అనగా ఆంధ్రమున) వ్యవహరింపబడును (సూ.౪) అని యుపదేశించెను. అట్లే 'య ర ల వ స హ క్షం లు హల్వర్ణః' సూ.౧౫. అని షట్‌భాషా వాగనుశాసన నన్నయభట్టును అవతిచ్చెను. ప్రాకృతమునను 'శష'లు లేవని ఆచార్య శ్రీ హేమచంద్రముని శబ్దానుశాసనమున కథితమాత్రవృత్తియందే 'శేష బుబూ......శష...వర్గే వర్ణసమామ్నాయో లోకాదవగన్తవ్యః' అని సంస్కృతమున ఉండి ప్రాకృతమున లేని వర్ణములలో 'శష'లను చెప్పినాడు. సంస్కృతమునుండి ప్రాకృత శబ్దములు ఏర్పడు సూత్రములను అధ్యాయము నాలుగు పాదములలోను వచించినాడు.

ప్రాప్యః సంయోగే.
దీర్ఘస్య యథాదర్శనం సంయోగే పరే
హ్రస్వో భవతి. ఆమ్రం అమ్బం,
తామ్రం తమ్బం, (అట్లే శ్రేష్ఠిన్ సెట్ఠి).
శషోః సః.
శకార షకారయోః సో భవతి.
క గ ట డ త ద ప శ ష స ఃక ఃపా
మూర్ధ్వం లుక్. (శ్రేష్ఠి సెట్ఠి)

ఈ మొదలగు సూత్రములచే 'శ్రేష్ఠి' అను సంస్కృతమునుండి 'సెట్ఠి' అను ప్రాకృతము, మొదటియక్షరము హ్రస్వదంత్యము 'సె'యు రెండవ యక్షరము హ్రస్వము ఒత్తుతోడిది 'ట్ఠి'యు కూడి 'సెట్ఠి' ఐనది. దానినుండి తెనుగున 'ఠ'-ఒత్తుకు బదులు ట-ఒత్తు కలిగిన 'సెట్టి' యైనది. కావున తెనుగున సాధుశబ్దము 'సెట్టి' యగును గాని 'శెట్టి' కాని, 'చెట్టి' కాని, 'చెట్టి' కాని, 'షెట్టి' కాని కాదు.

సంస్కృతము ప్రకృతి. అందుండి పుట్టినది ప్రాకృతము. సంస్కృత ప్రాకృతముల సౌందర్యం బరికించిన సంస్కృతము పరుషము, ప్రాకృతము మృదువు సుకుమారము. అట్లని మహాకవియై బాలరామాయణ బాలభారతాది నాటకములు రచించినవాడును, ఆచార్య మహత్తరుడై 'కావ్యమీమాంస' ను అనుశాసించినవాడును అగు రాజశేఖరుడు తాను రచించిన 'కర్పూరమంజరి' అను నాటకమున (గాథ) 'పరుషాః సంస్కృతబన్ధాః

ప్రాకృతస్తు పెళ్ళాసి భవతి సుకుమారః
పురుషమహిళానాం
యావదిహాన్తరం తేషు తావత్.'

(సంస్కృతరచనలు పరుషములు, ప్రాకృత రచనలు సుకుమారములు. మగవారికిని ఎలనాగలకును ఎంత వాసియో వానికిని అంతయు అంతెను. తొంటియాంధ్రచక్రవర్తి హాల శాతవాహనుడు ప్రాకృతగాథాసప్తశతిని కూర్చిన కవిరసికప్రకాండుడు ఆనతిచ్చినాడు.

'అమిఅం పాఉఅకవ్వం పఢిఉం సోఉం అ'
'అమృతం ప్రాకృతకావ్యం పఠితుం శ్రోతుం చ'
అని ప్రాకృత కావ్యము చదువను గాని వినను గాని అమృతమట.

పఠిత్వా రస ప్రలబ్ధ ధియః
లోకే బహుమన్యన్తే
వైకృతకావ్యాని చాన్య దశహేయః.'
'ఆద్యప్రకృతిః ప్రకృతి క్చాద్యా
ఏషా తదెవా ద్వికృతిః'

అని షట్‌భాషా వాగనుశాసనుడు నన్నయభట్టారకుడు ఆద్యప్రకృతి యనగ సంస్కృతమునకును, ప్రాకృతమునకును తెలుగు వికృతి యనియు, ఈలోకమున పెద్దలు విద్వాంసులు చిత్తమున రసమునకై - మాధుర్యమునకై - అనగొన్నవారై తమ సొంతదేశముదైన దేశమును భాషను అభిమానించుటం జేసి 'వైకృతకావ్యములను' అనగా తెలుగు కావ్యములను బహుమానింతు రనియు తెలిపినాడు. 'రసప్రలోభముచేత' అని కారణము ఉపన్యసించినాడు. సంస్కృతము కన్న ప్రాకృతము సుకుమారము అమృత తుల్యము అని వారనియుండగా, దానికిని పైమెట్టుగా తెలుగు రసవత్తర మని నన్నయ మతము. దానినే ఆముక్తమాల్యదా కారుడు, 'ఎల్ల నృపులు గొలువ బాసాడి దెలిగిన వాడు' ఆపరిశీలనమును తలంచి 'తెలుఁగ దేల' 'దేశభాషలందు తెలుగు లెస్స' అని తెలుగు పులకించమును పారమునం బొనిది మధురిమకు, తక్కిన దేశభాషలకు మిన్న అని తన హృద్గానుభవమును చెప్పినాడు. మఱియు 'Telugu is the Italian of the East' అని భాషాసిక ప్రకాండుల తలంపు. అట్టి మాధుర్యమునకు తావలమను సంస్కృత 'శ్రేష్ఠి'నుండి దిగిన ప్రాకృత 'సెట్ఠి' నుండి పుట్టిన తెలుగుసెట్టి, కలకండ గాను తేనెగడ్డగాను చప్పరింపదగినది.

"శ్రేష్ఠి - శ్రేష్ఠం ధనాదిక మస్యాస్తీతి. కులోత్తమశిల్పీ. యథా - 'కలీః స్త కలీ శ్రేష్ఠి కుల శ్రేష్ఠిని శిల్పినాం' ఇతి జటాధరః" అని రాధాకాంతదేవీయము. శ్రేష్ఠి శ్రేష్ఠము అనగా ధనాదికము కలవాడు. శిల్పులలోను కులమున చాల ధనికుడు గానుండువాడు శ్రేష్ఠి-సెట్టి. ఆయాశిల్పికులముల ధనాదికము చే మహత్తరుడుగా నుండువాడు సెట్టి. ఏగొప్ప వర్తకుని చేసి అది యొక బిరుదునామము. కావుననే బహుజనపల్లి సీతారామాచార్యుల వారు శబ్దరత్నాకరమున 'సెట్టి'కి 'కోమట్లు లోనగువారి పట్టపుఁ బేరు' అని అర్థము చెప్పుచు 'కోమట్లు' అని వ్రాయక 'కోమట్లు లోనగువారు' అని వ్రాసినారు. పట్టమనగా బిరుదు. బ్రౌణ్యమున 'సెట్టి-a merchant; the title assumed by all members of the Beri, Komati, or Balija tribe who are merchants' అని వివరము గలదు. గొప్ప వ్యాపారము చేసి దాన మిక్కిలి ధన మార్జించువా రందఱును సెట్లె. కోమట్లు కానివారును కలరు తెలుగుల శిల్పములవారు ధనాధికులు సెట్లె. అట్టి కుటుంబములకు చెంది తరువాత పరంపరగా అర్థవైశ్యమును పొందినను దానివారు పేరితో బొకదారికముగా ఈ సెట్టిబిరుదు మూనినట్లున ఘటించుకొనుట వారుకు. అయ్యలరాజు రామభద్రామాత్యుని సాంపతింశతి మూడవ కథలో ఒక తొగట సెట్టి అనగా సాలెసెట్టి దుకాలమ్ము లమ్ముకొనుటకు పేరుకగొని సంతకు పోయెను. అనగా శిష్టులనోట సాలెయు సెట్టియే.

"తుటూ తదస్య యత్ర్కార్యః" – ఈ సంబంధవ మహత్తరులం గూర్చిన యీ సాధుశిష్టనిర్దేశములం గొన్నిటి గనవగును. ముద్రారాక్షసమున అమాత్యరాక్షసుని ప్రాణమిత్రము మణికారశ్రేష్ఠిం గూర్చి 'మణియారసెట్టిలో చన్దనదాసన్న' అనియు, 'సెట్టి చన్దనదాసన్న ఇవలో తువరాధరో భవిస్సది.' అనియు. ఆ చందనదాససెట్టిం గూర్చియే నాటకాంతమున 'ఏష శ్రేష్ఠీ చన్దనదాసః పృథివ్యాం సర్వ నగర శ్రేష్ఠిపద మారోప్యతాం.' అనియు. ఈ చందనదాస సెట్టికించెను సెట్టిమహత్తరు డుండునా? ఆంధ్రకవితా శ్రీనాథుడను శ్రీనాథుని హరవిలాసమునకు కృతిపతి కంచిసెట్టికతి అవచి తిప్పయసెట్టి (=త్రిపురాంతకశ్రేష్ఠి). అందుండి – 'దేవయసెట్టినందనుని', 'సింహాద్రివిభు పట్టణ శ్రేష్ఠుడైన సెట్టి జగసెట్టి సావాణి సెట్టివిభుడు' 'అన్నమంబు పెట్టును శంకరభక్త కోటి కాసేతు హిమాచలంబవచి సెట్టి', 'తిరుమలనాథ సెట్టికిని ధీరుని భట్టికి,' 'చామిసెట్టి', 'వైశ్యకులోత్తముండు,' 'సహోదరులు తిరుమలసెట్టియు జామిసెట్టియు,' 'విబుధులోకమునకు సెట్టిపతికి', 'వణిగ్వంశకరుడు విబుధులోకమునకు – సెట్టి శ్రేష్ఠుడు, 'సిరాలసెట్టి యను రసుగుట యుకు 'మూర్ఛ చెలిసె సిరాలసెట్టి,' 'చేర కేతెంచి విబుధలోకసెట్టి,' 'అమృతపాకము లగు చేసి రాకుమాంబ సెట్టిసీతయూలు పంకాద్రిశిఖరుని,' 'సెట్టి తోడ్తెచ్చె జంగమసిద్ధ వృద్ధు. 'శ్రీ కాదోదకము గొనియె ... వ్యాపారిసార్వభౌముండు,, 'నాకొప్పు గోమటులతోడ సంబిసెట్టి'. అయ్యలరాజు నారాయణామాత్యుని హంసవింశతి షష్టవిభావ కథ కిరాతదేశమున నుండెడు 'కోమటి పోలిసెట్టి' ప్రతికినిది. అంతే కాదు [illegible] కథలోని సీకాంక రెడ్డినివ్వాని వలచిన వేశ రత్నగుప్తుడు వైశ్యకాయకుడు ఆ రెడ్డికి 'సెట్టిగాడు' అయెను. వేదము వేంకటరాయ శాస్త్రులవారి ప్రతాపరుద్రీయ నాటకమున ఓరుగంటి నగరమున కోమటిబిడ్డ యని ఆభిజాత్యమును స్మరించుకొన్నవాడు పెద్దసెట్టి-రతి వాలవర్తకుడు.

'బ్రాహ్మణ శ్రీవైష్ణవులందు అను 'ఆచార్య' అనియో 'అయ్యంగారు' అనియో తమ తొంటి పెద్దలు వేదముల వ్యాఖ్యానించుచు ఉపాధ్యాయత్వము గురుత్వము నెఱపుచుండినందున ఘటించుకొన్న యాచార్యాది బిరుదము ఆ యభిమానమును మానజాలక ఇప్పటికిని నిజనామాంతమునకు గానే ఘటించుకొనుట వారుకు పరోయినది. మాధ్వులును తెలుగు వైదికాచారపరులు అట్లే ఆచార్య బిరుదమును నామముతో కలుపుకొందురు. కంసాలులు తాము విశ్వబ్రాహ్మణుల మనియు, బ్రాహ్మణోత్తములకన్న తక్కువవారము కామనియు, బ్రహ్మ జన్మదరుము చేసిన ఆచార్యబిరుదమును ఘటించుకొందురు. మఱియు ఇప్పుడు నిమ్నమనుకొనే పలు జాతుల వారు ఆచార్య శాస్త్రి రావు గారు సెట్టి అనునవి నామాంతముగా కూర్చుకొనుట కలిగియున్నది. 'శ్రీనివాసాచార్య (సెట్టి)' ఉన్నాడు కాబోలు. పేరును బట్టి జాతిని ఊహించుట క్రమముగా పొసగని కార్యము కాబోవునేమో!

అవ్యుత్పన్నులయు సంస్కారహీనులయు నోట సాధుశబ్దములు అపభ్రష్టములై గ్రామ్యత పొందును. ఆచార్య శబ్దము ఆచార అనియు, గ్రామ్యజనుల నోట 'అచార్లు' అనియు, రూపొందుచుండును. నామిత్రుడొక్కని మిక్కిలి గౌరవపదమున నున్న వానికి 'శ్యామాచార్లు' అని పేరు. వ్రాసికొనువానిని 'చార్లు' అని తోడివారు [illegible] వ్యాఖ్యానమున అత్యంత నిర్దేశముల చేయుచుండిరి. కార్యవశమున మాలవాడలో పోవుచున్న యొక్క జన్మదినముగలవాని పేటు పడిరట మాలలు, 'పట్టుకోండిరా బ్రాహ్మణ్ణి, కొట్టండిరా' అనుచు. ఆ యయ్య [illegible] కొడుకు చెంగి, కట్టాలన [illegible] 'బ్రాహ్మణుడా!' 'నేను బ్రాహ్మణుడను కాను!' అని బతిమాలుచును అరిచెను. మాలలు నిక్కబడి 'మఱి నీ పేరేమి?' అనగా 'నేను ఆచారిని, కంసాలిని' అని జాలిగా అప్పగించుచు హుంకరించెనట. అంతట ఆ గ్రామ్యమునబట్టి అతడు కంసాలి యని వారు విడిచిపెట్టిరట. అసాంత్రీయము తంబళవారు నాయనయు కొడుకును జందెము బొట్టు కట్టు కలవారు ఒక శిష్ట బ్రాహ్మణ భోజనశాలలో ఎట్లో తెలియక ప్రవేశము పొంది కూర్చుండిరట. భోజన మధ్యమున కొడుకు 'పులుసు' అన్నాడట. 'ఎవడవురా నీవు తంబళ బిడ్డవా?' అన్నాడట [illegible]. ఆ మాట గ్రామ్యతే నీపని [illegible] సున్నవాడు. అందులకే గుట్టు తెలిసిపోయిన దని భ్రాంతి చెంది జంకి 'ఓరి నాయనా, కనక్కొన్నారురో' అని కేక వేసినాడట, అకొడుకు. అది యింకను మిక్కిలి తంబళ గ్రామ్యముగా నున్నందున కనిపట్టి [illegible] వారిని సంక్షిప్తం చేసి అతని తరిమి చేసినారని తిన్ని తిరిగిపోయినారట.

ఇట్లు సాధుశబ్దములు ఆయా జాతినోట అట్లట్లు జాతిని పట్టియాగ అంతే నిరూప మగు విశేషగ్రామ్యరూపము చెందుట కలిగినదే. అయినను ప్రకృతమున కోమటిగ్రామ్యము శెట్టి యనియో, వేగ్రామ్యము 'చెట్టి' యనియో, బలిజ గ్రామ్యము 'షెట్టి' యనియో, సాలెగ్రామ్యము 'శెట్టి' యనియో నాడుకబడియున్నదా? అవ్యుత్పన్నునినోట మోటుగాడు మొదలుకొని నాగాసువాని దాక తమ, మఱియు జాతిలోలది గాను, 'సెట్టి' యొట్టి భిన్నభిన్న గ్రామ్యరూపములం దాల్చునో! తాల్చును గాక. ఐనను ఆశబ్దము యొక్క సాధురూపము సెట్టియే యగును. కోమటి గాని వేరుగాని బలిజ గాని సాలె గాని తన్ను ఎవరైనను ఈ సాధు సెట్టిశబ్దముతో సంబోధించినను నిర్దేశించినను, కంసాలిని ఆచారి యన్నట్లు శెట్టి షెట్టి చెట్టి మొదలగు అపభ్రష్టరూపములం సంబోధించుచున్నను నిర్దేశించుచున్నను 'అయ్యో! జాతి చెడితినే' అని అవమానము ఎంచుకొని దుఃఖపడునా? కావున కోమటి యేమి సెట్టియే. ఇతరులును సెట్లే. అందులకు అట్టి నిర్దేశమే తమ తమ యాభిజాత్యమునే పొందుదురు.

రోహిణీకార్తె అయినను
టి. కె. యమ్. 6
పరివిత్తనములు
***
తెల్లకేసరి అనునది కావలసిన మేలు రకము స్వచ్ఛమైన T. K. M. 6 పరివిత్తనములు ఇంకా [illegible] దొరుకును.
పెళ్ళకూరు సుందరరామరెడ్డి,
[illegible]పాళెం, కోవూరు తా॥ | 204, బృందావనం, నెల్లూరు.

డిప్యూటీలు, పూలదండలపైన డబ్బు దండుగ జేయవద్దు

—0—

ఆ ధనాన్ని సంస్థలకు సద్వినియోగం చేయవల సిందిగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య సలహా

చిన్నచెరుకూరు బోర్డింగ్ హోం భవన ప్రవేశోత్సవం: మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారిచే బాపూజీ చిత్రపటావిష్కరణ

ఆదర్శ గ్రామమైన చిన చెరుకూరులో, 32 వేల రూపాయల వ్యయంతో నిర్మింపబడిన అనాధ శరణాలయ నూతన భవనానికి, 24 తేదీ వుదయం, ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు ప్రవేశోత్సవం జరిపారు. పరిశ్రమలమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు ఈ భవనంలో బాపూజీ చిత్రపటాన్ని ఆవిష్కరించి, సభాధ్యక్షత వహించారు.

అనాధశరణాలయం పాలకవర్గం వారి స్వాగతపత్రాన్ని, నిస్వార్థ, నిరాడంబర, నిజగాంధేయుడు శ్రీ వేమారెడ్డి రామరాఘవరెడ్డిగారు చదివి సమర్పించారు. గ్రామపంచాయతీ ఒక వినతిపత్రాన్నిచ్చింది. అనాధశరణాలయం స్వాగతపత్రింలో విద్యార్థికి నెలకు యిచ్చే రూ 8ల గ్రాంటు చాలటం లేదని, సాంఘిక సంక్షేమ వసతిగృహాలలోని వారికి వలెనే అధమపక్షము రూ 15 లకు తగ్గని విధముగ గ్రాంటు మంజూరు చేసినగాని తప్ప శరణాలయ నిర్వహణ సాధ్యంగాదని తెలియచాఉరు. ఈ గ్రామంలోని సీనియర్ బేసిక్ పాఠశాలను, పై సంవత్సరంనుండి పోస్టుబేసిక్ పాఠశాలగా మార్చవలసిందిగా కోరారు. పంచాయతీవారు చిన చెరుకూరు—కాకుమల్లి రోడ్డుకు 32 వేల రూపాయల పూర్తి గ్రాంటు నివ్వించవలసిందనే కోర్కెతోపాటు; హరిజనులకు యిండ్ల నివేశన స్థలము లిప్పించవలసిందని; నెల్లూరు — చిన చెరుకూరు — కోత్తపాళెం బస్ రూటు ప్రైవేటు రద్దుచేయించవలసిందని విజ్ఞప్తి చేశారు.

ఆదర్శ ఓజ్ఞులు శ్రీ ఆకిలి మల్లికార్జునయ్యగారు ప్రశంసాపద్యాలను స్వయంగా వ్రాసి, శ్రావ్యంగా చదివి మంత్రులకు సమర్పించారు.

సభాధ్యక్షతవహించిన శ్రీ సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ, రామరాఘవరెడ్డిగారి నిస్వార్థసేవను కొనియాడారు. ఒకరోకరి మధ్య ఎన్నివిభేదాలున్నా, గ్రామాభివృద్ధి కార్యాల్లో ఐక్యతను ప్రదర్శించే చిన చెరుకూరు గ్రామస్థులను చూచి తక్కిన అన్ని గ్రామాలవారు నేర్చుకోవలసివున్నదన్నారు. పూజ్య బాపూజీ చిత్రపటాన్ని ఆవిష్కరించడంవల్ల తమజన్మ తరించిందన్నారు. చిన చెరుకూరులో హరిజన యిండ్ల నివేశస్థలాలకుగా 3 ఎకరాలా 90 సెంట్లు అక్వయర్ చేయబడి వున్నదన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు ప్రసంగిస్తూ ద్వితీయ ప్రణాళికలో గృహనిర్మాణానికి కేటాయించే మొత్తంలో, జనాభా నిష్పత్తిలో హరిజనులకు కొంత మొత్తం ప్రత్యేకించ బడగలదన్నారు. హరిజనులకు నివేశనవసతి కల్గించడం ఒక్క ప్రభుత్వమే చేయాలంటే సాధ్యపడదని, భూములు దానమిచ్చినట్లే, యిండ్ల నివేశనస్థలాలకి పనికివచ్చే భూమి ఒక్కసెంటు దానమిచ్చినా, అది పవిత్రమైన భూదానంగా వుండగలదని శ్రీ సంజీవయ్యగారన్నారు. చిన చెరుకూరు, కాకుమల్లి రోడ్డుకు కోరిన పూర్తిగ్రాంటును ప్రస్తావించి, ఒక్క పంచాయతీకి పూర్తిగ్రాంటివ్వడం సాధ్యపడదన్నారు. బస్సురూటు విషయం ఒక ముఖ్యమంత్రికి చెప్పాల్సిన విషయం కాదన్నారు. పోస్టుబేసిక్ పాఠశాలగా మార్చే విషయం విద్యామంత్రి దృష్టికి తీసుకురాగలనన్నారు.

అనాధశరణాలయం బాలురకు గ్రాంటు పెంచే విషయంలో పరిశీలన జరుగుతున్నదని; హాస్టలుకు ప్రభుత్వమిచ్చే గ్రాంటు పూర్తి ఖర్చును భరించేది గాగాక, జరుగుతున్న మంచి కార్యాన్ని ప్రోత్సహించుటకు సాయపడే యిచ్చే విరాళమని, యీ సిద్ధాంతం తెలియక ఎక్కువ చేయుమని అడుగుతుంటారని సంజీవయ్యగారన్నారు.

మంత్రులకిచ్చే డిప్యూటీలు, వేసేపూలమాలల మీద వేలు వందలు దండుగజేసేబదులు, ఆ ధనాన్నంతా చేర్చి, యిలాంటి సంస్థలకు భవనాలు నిర్మించడం వుచితంగా వుండగలదన్నారు.

మంత్రులతోపాటు వచ్చిన అతిథులకు సభకుముందు అల్పాహారవిందు జరిగింది.

శ్రీ సంజీవయ్య, శ్రీ సుబ్బారెడ్డిగారలు చిన చెరుకూరునుండి బయలుదేరేముందు వారి జనవాడను సందర్శించారు. — మా. వి.

★★ పల్లెలు ★★

(4వ పేజీ తరువాయి)

శ్రీ ముసునూరు సుందరరామిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. కరిపత్తు కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునం, శ్రీ శేషరి వెంకటామయ్య, శ్రీ యం. నరసింహారెడ్డిగారలు ప్రసంగించిరి. కోటపల్లిగూడూరు సమితి అధ్యక్షులు శ్రీ మెట్టా రాజగోపాలరెడ్డిగారు పతాకావిష్కరణ చేశారు. వెంకటాచలం అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరధరామరెడ్డిగారు అంధికారుల విధులనుగూర్చి మాట్లాడించారు. శిబిరానికి అధికార అధ్యాపకులుగా శ్రీ యం. రామస్వామిరెడ్డి, అనధికార పంతుళ్లుగా శ్రీపతి వెంకట్రామయ్య, ఏ. వెంకట్రామరెడ్డి, చిరుతానూరు సుబ్రహ్మణ్యం వగైరాలు వ్యవహరించారు. —ఓ. వి.

సూళ్లూరుపేట విద్యుచ్ఛక్తి శాఖవారి నిర్లక్ష్యం

విద్యుచ్ఛక్తి ప్రసారాన్ని ఆపుచేయకుండ కూలీలను పైకి ఎక్కించి నందువల్ల యిటీవల రెండు ప్రమాదాలు జరిగినవి. లైన్‌మెన్‌గా పేరుకు మస్టరుకూలి వెంకటేశ్వర్లు అనువానిని ఎక్కించబడి, విద్యుత్ప్రసారం జరుగుతున్నందున తీగలలో చిక్కుకోగా, వెంటనే అక్కడున్న లైన్‌మెన్ ఫ్యూజు తీసివేసిన తర్వాత వెంకటేశ్వర్లు క్రిందపడి, తీవ్రమైన గాయాలకు గురిగావడం జరిగింది. ఈ సంఘటన జరిగిన వారంరోజులకు, 8-4-60 తేది, మన్నారుపోలూరు సెక్షన్‌లో ఎన్. యం. ఆర్. గా వున్న అంకయ్య సూళ్లూరుపేటలో స్థంభంపైకి ఎక్కి, షాక్ తగిలి, క్రిందపడి, భుజం ఎముక విరిగినది. ఈ ప్రమాదం జరిగినపుడు లైన్‌మాన్, పవర్ సైజరు గారలు అచ్చటే వున్నారు. మొదటి అనుభవం తర్వాతకూడా జాగ్రత్త తీసుకోకపోగా అంకయ్యను వెంటనే హాస్పిటలుకు చేర్చక, కనీసం వారి యింటికికూడా తెల్పక, ఆరాత్రి 2 గంటలకు స్పృహతప్పిన స్థితిలో ఖండిలో అంకయ్యను వారియింటికి తీసుకపోయి ట్రోలీ రని, అతనిని చెట్టుమీదనుండి పడినట్లు చెప్పవలసిందిగా కోరారని తెలుస్తున్నది. అంకయ్య ప్రస్తుతం (12 తేదీ) మద్రాసు జనరల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఇలాంటి నిర్లక్ష్య ప్రవర్తన యికముందు లేకుండా చూస్తూ, ప్రమాదానికి గురియైనవారికి సహాయపడవలసిందిగా విద్యుచ్ఛక్తిశాఖ వున్నతాధికార్లను కోరుతున్నాము.

—ఆర్. యం. ఆంజనేయులు, పంచాయతీ వుపాధ్యక్షుడు.

తెలుగురాయపురం క్యాంపు

చేజర్ల సమితి ఆధ్వర్యాన యిటీవల జరిగిన గ్రామసహాయక శిక్షణ శిబిరానికి శ్రీ పి. మల్లికార్జునంగారు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ వై. కృష్ణారెడ్డిగారు అధ్యక్షత వహించారు. వివిధశాఖల విస్తరణాధికార్లు మూడు రోజులపాటు వుపన్యాసాలు చేశారు. శ్రీ వి. యస్. రాజారెడ్డిగారి పర్యవేక్షణలో ఆటలు, పాటలు, వినోద, శ్రమదాన పోటీలు, కార్యక్రమాలు చక్కగా జరిగినవి. బి.డి.ఓ. శ్రీ యన్. ఎస్. రామానుజంగారు శిక్షణ పొందిన గ్రామసహాయకులను గూర్చి ప్రసంగించారు. —యస్. ఇ. ఓ.

పాఠశాలల వార్షికోత్సవాలు

(4వ పేజీ తరువాయి)

వృద్ధి కరచవలసిందిగా సభాధ్యక్షులు కోరిరి. కరిపత్తు ప్రసిద్ధులు శ్రీ ధనంకుల నరసింహం, ఉపాధ్యాయులు యస్. వి. శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యంగారలు వుపన్యసించారు. వివిధపోటీలలో గెలుపొందినవారికి బహుమతులు, మెడల్ సర్టిఫికేట్లను శ్రీ పద్మని దిన్నపు ఆయుడు, శ్రీ పూజారి రాజగోపాలయ్యగారలు పంచిపెట్టిరి. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ మాదాల తిమ్మయ్యగారి ధన్యవాదములతో సభముగిసింది.

—ఎల్. వి. రమణయ్య.

సూళ్లూరుపేట

ఉన్నతపాఠశాల సాంస్కృతిక వైజ్ఞానిక మహోత్సవములు 17, 18 తేదీలలో విజయవంతంగా జరిగినవి. మొదటిరోజు కార్యక్రమానికి నైల్యే పి. డబ్ల్యుడి. ఇన్‌స్పెక్టరు శ్రీ వెంకటచలపతినాయుడుగారు అధ్యక్షత వహించారు. నెల్లూరు ట్రెయినింగ్ కాలేజి ప్రిన్సిపాలు డాక్టరు శ్రీపాద కృష్ణమూర్తిగారు వుపన్యసించారు. ఈ సందర్భంలో చక్కని వైజ్ఞానిక ప్రదర్శనం ఏర్పాటుచేయబడింది.

రెండవరోజు కార్యక్రమానికి నీడవోలు శ్రీ ముదిగొండ లింగమూర్తిగారు అధ్యక్షత వహించారు. గుంటూరు ఆంధ్రక్రైస్తవ కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ జమ్మలమడక మాధవరాయశర్మ, శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారలుపన్యసించారు. కవులకిని చందనపుష్పతాంబూల సహితంగా సత్కారించారు. హెడ్మాస్టరు శ్రీ యం. వెంకటరమణయ్యగారు వందన సమర్పణం చేశారు. —ఓ. వి.

వరిగుంటపాడు

మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవం శ్రీ నాగభూషణంగారి అధ్యక్షతన 12 తేది జరిగింది. సామూరు ప్రధానోపాధ్యాయుడు శ్రీ యం. సుబ్రహ్మణ్యంగారు ప్రస్తుత విద్యా విధానాన్నిగూర్చి వుపన్యసించారు. పాఠశాల నివేదికను శ్రీ అగస్త్యరాజు అంజనేయులు గారు చదివారు. హెడ్మాస్టరు శ్రీ పి. అంజనాద్రిగారు స్కూలు అభివృద్ధికి కమిటీవారు చేయవలసిన కృషిని వివరించి, ఖర్చువరకు కోరతను తెల్పగా కొందరు దాతలు వాగ్దానాలు చేశారు. భోజనానంతరం 'ప్రతాపరుద్రీయం' చక్కగ ప్రదర్శించబడింది.

—బి. యన్. రాజా.

విరువూరు

ప్రాధమికోన్నత పాఠశాల వార్షికోత్సవం కానసభ్యుడు శ్రీ ఆనం సంజీవరెడ్డిగారి అధ్యక్షతన 9 తేది జరిగింది. కరిపత్తు కార్యదర్శి శ్రీ మల్లికార్జునంగారు సభను ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ యం. రామమూర్తి స్వాగత పంచరత్నములు, నివేదిక చదివారు. చేజర్ల డిప్యూటీ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. వి. కృష్ణమూర్తి, బి. డి. ఓ. శ్రీ ఎన్. యస్. రామానుజంగారలు వుపన్యసించారు. సమితి అధ్యక్షుడు శ్రీ ఎరబాల కృష్ణారెడ్డిగారు బహుమతులు పంచారు.

సభకు ముందు యువజనసంఘం అధ్యక్షుడు శ్రీ ఓ. వేణుగోపాలరెడ్డి పతాకావిష్కరణం గావించగా, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ క. పిచ్చిరెడ్డి వ్యాయామక్రీడలకు ప్రారంభోత్సవం చేశారు. —ఓ. వి.

కావలి యడవల్లి

ప్రాధమికోన్నత పాఠశాల వార్షికోత్సవం 19 తేది జరిగింది. కరిపత్తు అధ్యక్షులు శ్రీ బల సూరు వెంకురామానాయుడుగారు అధ్యక్షత వహించారు. శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు సభను ప్రారంభించారు. శ్రీ జి. సి. కొండయ్యగారు యీ సందర్భంలో వుపన్యసిస్తూ యీ స్కూలును మిడిల్ స్కూలుగా మార్చుటకు పట్టుదలవలసిందిగా కరిపత్తును కోరారు. ఆత్మకూరు బి. డి. ఓ., విద్యాశాఖ ఇన్‌స్పెక్టరు గారలు కూడా వుపన్యసించారు.

—ఓ. వి.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)
పిల్లల లివర్ అండ్ ప్లీహా వ్యాధులను నివారించును
డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మద్రాసు-4. ఫోన్ నెం. 71354 ను.
బ్రాంచి: 7, పారంగపాణిపిళ్లె తోటవీధి - కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరకును

వాకాడు హాస్టలు వార్షికోత్సవం

(7వ పేజీ తరువాయి)

ప్రాయులుండినవి. ఇక్కడదురాచారం అవసరము అని అనుకున్నమాట వాస్తవం. ఈ సంస్థనుగూర్చి చాల తేలికైన అభిప్రాయం కలిగి వుండినాను. ఈ వూరు వచ్చేవరకు, యీ సంస్థను చూచేవరకు నాకు యథార్థం బోధపడలేదు. ఈ హాస్టలును చూస్తుంటే, స్త్రీలును చూస్తుంటే సినిమా చూచినట్లేవుంది. ఇంత చిన్నగ్రామంలో యింత పెద్దసంస్థ మహోన్నత స్థితిలోవుండడం ఆశ్చర్యకరమైన విషయం. ఇది అతిశయోక్తి గాదు. పొగడడం పత్రికా రచయితలకు చేతగానిపని. అందులో నాకు అలవాటులేదు, అవసరం లేదు. పత్రికా రచయితనైనాటిగుండా మంచి మాటరాదు. మనస్ఫూర్తిగా చెప్తున్నాను. భద్రాద్రిక్షేత్రం వెళ్లినపుడు ఎట్లా నాహృదయం పులకాంకితమైందో, యీ సంస్థను దర్శించినప్పుడూ అట్లనే పులకాంకితమైంది. భద్రాద్రివలె యిదీ ఒక దివ్యమైన క్షేత్రం. అక్కడొక్కచోటనే దేముణ్ణి చూడగలుగుతాం. ఇక్కడ 750 మందిలో చూడగలుగుతున్నాము." అన్నారు శ్రీ వెంకటశేషయ్య.

బాలకృష్ణారెడ్డిగారి అనుపమాన సేవను కొనియాడుతూ వెంకటశేషయ్య గారిలా అన్నారు—"భక్తిలేకుండా యిలాంటి సంస్థలను స్థాపించడం నిర్వహించడం సాధ్యమా? బాలకృష్ణారెడ్డిగారు 22 ఏండ్లు తపస్సు చేశారు. వారి తపోబలం వల్లనే యీ సంస్థ యింతటి మహోన్నతస్థితికి రావడం సాధ్యమైంది. భద్రాద్రిరాముని కొరకు రామదాసు ఎన్ని కష్టాలుపడ్డాడో, ఎన్ని యాతనలనుభవించాడో; బాలకృష్ణారెడ్డి గారుగూడా అన్ని కష్టాలు, యాతనలు అనుభవించారు. ఈ పద్ధతులలో, ఇంతటి సుశిక్షణతో, ఇంతటి దక్షతతో నిర్వహించబడే సంస్థ నభూతో నభవిష్యతి. దీన్నిగాంచి దిగ్భ్రాంతి చెందిపోతున్నాను" అని హృదయకుహరమునుండి వెల్లువికి వచ్చిన భావావేశంతో వెలిబుచ్చారు శ్రీ వెంకటశేషయ్య.

1920 నుండి హరిజనోద్ధరణ కొరకు జరుగుతున్న పుణ్యకార్యాలకు, బాలకృష్ణారెడ్డి రూపకల్పనచేసి చూపిస్తున్నారని వుద్ఘాటించారు శ్రీ వెంకటశేషయ్య. హరిజనోద్ధరణను గూర్చి ప్రస్తావించి, అది హరిజనోద్ధరణ గాదు మన వుద్ధరణేనన్నారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు సీతమ్మ చిత్రపటాన్ని ఆవిష్కరించి ఆ వృద్ధమాతకు అంజలి ఘటించారు.

శ్రీ మరుపూరు కోదండరామిరెడ్డిగారు 'ఆనందాతిశయంతో వచ్చిన భావోద్రేకాన్ని వెలిబుచ్చే అవకాశం యిచ్చినందుకు' కృతజ్ఞత వెల్లడిస్తూ, బాలకృష్ణారెడ్డిగారి నిష్కామకర్మను కొనియాడుతూ, విద్యలో శిక్షణలోగాక, లలితకళలలోగూడా ముందడుగు వేస్తున్న విద్యార్థులను, తయారు చేస్తున్న బాలకృష్ణారెడ్డి, [illegible] గార్లను అభినందిస్తూ మాట్లాడారు.

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డిగారు 40 మంది విద్యార్థులతో మొదలైన హాస్టలు భాద్యతనుండి తాను తప్పుకున్నానని చెప్తూ, 750 విద్యార్థులను, అందులో 150 మంది బాలికలను మంచి క్రమశిక్షణతో పోషిస్తున్న బాలకృష్ణారెడ్డిగారి ప్రతిభను పొగడినారు.

శ్రీ చెంచురామానాయుడుగారు ప్రసంగిస్తూ, సంఖ్యలో వుంటేవుండవచ్చునేమోగాని, క్రమశిక్షణలో, అభ్యుదయంలో యింతటిహాస్టలు లేదని, దీనికి బాలకృష్ణారెడ్డిగారే కారకులన్నారు.

శ్రీ పాటూరు సుబ్రహ్మణ్యశాస్త్రిగారు 'బాలకిష్టడు' అని ఎంతో చనువుతో బాలకృష్ణారెడ్డిని సంబోధిస్తూ, అతనిలో దైవశక్తి వుండబట్టే యింతటి మహత్తర కార్యాన్ని నిర్వహించగలుగుతున్నాడన్నారు.

హాస్టలు బాలబాలికల విజ్ఞాన వినోద సంగీత వ్యాయామ ప్రదర్శనలు ప్రేక్షకరంజకంగా వుండినవి.

బాలకృష్ణారెడ్డిగారు యీ కార్యక్రమాలకు విచ్చేసిన అతిథులకు, పేదసాదలకు — రెండుపూటలా — దాదాపు 4 వేల మందికి 'లేదు' అనేమాట లేకుండా షడ్రసోపేతమైన విందుచేశారు.

రాత్రి, ఆకాశవాణి గ్రామీణ కార్యక్రమాల్లో నిత్యం వినిపించే శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రిగారు 'నందనార్' హరికథ చెప్పారు. —మా. వి.

రాజకీయ మహాసభ

(12వ పేజీ తరువాయి)

ఎలుకలున్నవని గుడిసె నెవ్వరూ తగులబెట్టరని, అందువల్ల కాంగ్రెసులోవున్న చెడ్డవారిని తొలగించుటకు ప్రయత్నించాలేగాని, సంస్థ చెడ్డదనకూడదని సంజీవయ్యగారన్నారు. పార్టీలోని ప్రతివ్యక్తికి స్వేచ్ఛవున్నదనే స్వతంత్రపార్టీకూడా ఒక పార్టీయేనా అని ప్రశ్నించారు. కొన్ని దశాబ్దాలవరకు దేశాన్ని కాంగ్రెసే పరిపాలించగలదనే దృఢవిశ్వాసాన్ని ప్రకటించారు.

శ్రీ అల్లూరు సత్యనారాయణరాజుగారు ప్రసంగిస్తూ, జిల్లా రాజకీయ మహాసభ మంచి తీర్మానాలు చేసిందన్నారు. రాష్ట్రంలో యువనాయకత్వం పరిపాలన చేస్తున్నదని, ముఖ్యమంత్రిగా సంజీవయ్యగారి ఎన్నిక ప్రపంచానికే కనువిప్పు అయిందని, యువకుల నాయకత్వాన ఆంధ్రరాష్ట్రం పురోగమిస్తున్నందుకు ప్రధాని నెహ్రూ మురిసిపోతున్నారని శ్రీ రాజుగారన్నారు. స్వతంత్రపార్టీమీద రాజుగారు తీవ్రమైన విమర్శలు చేశారు. స్వతంత్రపార్టీ ధనికులు ధనికులుగా, పేదలు పేదలుగా వుండాలంటున్నదని, యిలాంటి సిద్ధాంతం ప్రపంచంలో వుండడానికి లేదని, ధనికులు తమను స్వతంత్రపార్టీ రక్షిస్తుందని భావిస్తున్నట్లయితే వారు స్వాప్నిక జగత్తులో విహరిస్తున్నారని చెప్పవలసి వుంటుందని, మార్పులు రావాలని, అందరికి సమానావకాశాలు కలగాలని శ్రీ రాజుగారన్నారు. కావలికాల్వ తవ్వకాన్నిగూర్చి చేసిన నిర్ణయాన్ని శ్రీ రాజా సభలో వివరించారు. సోమశిలను ప్రస్తావించి, మనకుపోను నీరుమిగిలి, నిర్మాణవ్యయంలో వారు సగం భరించేట్లుంటే, మద్రాసువారికి నీరిచ్చుటకు తమ కభ్యంతరం లేదన్నారు.

కడపట శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు వందనసమర్పణం చేస్తూ, నెల్లూరుజిల్లాలోని 13 తాలూకాలలో 11 వెనుకబడివున్నవని, పూర్వంవచ్చిన మంత్రివర్గాలన్నీ యీ జిల్లాపట్ల నిర్లక్ష్యవైఖరి నవలంబించినవని, యీ మంత్రివర్గమైనా యీజిల్లా అభివృద్ధికి దోహదమీయాలని కోరారు.

కావలికాల్వకు [illegible]లోగాని, జూలైలోగాని శంకుస్థాపన జరిపించుకో వలసిందిగా సుబ్బారెడ్డిగారు ఆ రైతులను కోరారు.

మహాసభ పూర్తి అయ్యేవరకు రాత్రి 10-30 అయింది. వేదిక అలంకరణ, లైట్ల ఏర్పాట్లు ఆకర్షణంగా వుండినవి.

మహాసభకు వచ్చినవారికి మధ్యాహ్నం శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారు సంతర్పణచేస్తే, రాత్రి శ్రీ పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డిగారు విందు నడిపారు. —మా. వి.

వార్తలు వ్యాఖ్యలు

(2వ పేజీ తరువాయి)

చైనాతో రాజీ సంప్రతింపులు తప్పకిరావలసే తొందరపడడ మంచిదికాదు. యుద్ధంద్వారా, సరిహద్దు తగాదాను పరిష్కరించుకొనే సమస్యకాదు కాబట్టి నేడు గాకపోయినా రేపైనా ఈ సమస్య సంప్రదింపులద్వారానే పరిష్కారం కావలసివుంది. కాబట్టి చర్చలు వైఫల్యం పొందినవని ఎవరూ నిరాశపడనక్కరలేదు.


ఇప్పటికైనా మించిపోయింది లేదు. చైనా దిగివచ్చి, తన మొండి వితండవాదాన్ని వదలాడితే ఎప్పుడైనా రాజీకి అవకాశముంది.

క్రొత్త రాష్ట్రాల అవతరణ

మహారాష్ట్ర, గుజరాత్ లుగా బొంబయి విభజన కార్యరూపం ధరించింది. ప్రధాని శ్రీ నెహ్రూ మహారాష్ట్రకు యీ నెల 27 తేది ప్రారంభోత్సవం చేశారు. 30 తేది గుజరాత్ కు ప్రారంభోత్సవం జరుగుతుంది. చరిత్రాత్మకమైన మేడే నోత్సవం నాడే, సంయుక్త మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు శాశ్వతంగా అవతరించనున్నవి. చిరకాలంగా ఒకేప్రాంతంలో కలసి మెలసి వుండిన మహారాష్ట్రులు, గుజరాతీలు, యీనాడు సోదర భావంతో విడిపోతున్నారు. ఈ విభజన నిజంగా చరిత్రాత్మకమైన సంఘటన. చాలకాలం వివాదపడుతూ; మధ్యకాలంలో ద్విభాషారాష్ట్రం ఏర్పడి, అనేక అల్లరులు కొందరు ప్రాణాలుసహితం కోల్పోవలసిన సంఘటనలు కూడా జరిగెను. కాని ప్రజాభిప్రాయాన్ని గుర్తించి, నాయకులు తమవ్యక్తిగతాభిప్రాయాలను మార్చుకున్నారు. ప్రభుత్వం బొంబయివిభజనకు అంగీకరించింది. విభజనశాసనాన్ని పార్లమెంటు ఆమోదించింది. మనసుంటే మార్గాలు లేకపోలేదన్న సామెత, యీ విషయంలో రుజువైంది. బొంబయి విభజన కృషిలో ముఖ్యమంత్రి శ్రీ చావన్, మాజీకాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ ముఖ్యపాత్రవహించారు. జరిగిపోయిందేదో జరిగిపోయింది. మహారాష్ట్రులు, గుజరాతీలు గతాన్ని విస్మరించడం అవసరం. మహారాష్ట్రులుగాని, గుజరాతీలుగాని తామందరు భారతీయులమనే విషయాన్ని విస్మరించరాదు.

ఉమ్మడి బొంబయి రాష్ట్రం 43 జిల్లాలతో 4,82,55,221 జనాభాతో, 1,19,200 చదరపుమైళ్ల ప్రాంతంతో వుండేది. ఇప్పుడు మహారాష్ట్ర, గుజరాత్ లు 2:1 నిష్పత్తిలో విభజించబడ్డాయి. మహారాష్ట్రకు 26 జిల్లాలు, గుజరాత్ కు 17 జిల్లాలు వచ్చాయి. మహారాష్ట్రలో 3 కోట్ల 20 లక్షల ప్రజలు, గుజరాత్ లో ఒకకోటి 63 లక్షల ప్రజలు వుంటారు. అప్పులు, ఆస్తులుకూడ 2:1 నిష్పత్తిలోనే పంచబడినవి. క్రొత్త రాష్ట్రాలకిదే మా శుభాకాంక్షలు. అవి, శాంతి, అభ్యుదయం, సౌభాగ్యంతో విలసిల్లుగాక.

టైప్ రైటర్ల



వివరములకు

Typewriter Friends
72, Mount Road - Madras-6.
DIAL: 72569.

దేవాలయాల తాలూకు ధాన్యం అమ్మబడును

* * *

(1) నెల్లూరు తాలూకా ఇదుమూరుపేట గ్రూప్ దేవాలయముల తాలూకు సుమారు 30 పుట్లు ధాన్యం వేలంపాటలో అమ్మబడును. కొనుగోలుదార్లు 4-5-60 తేది మధ్యాహ్నం 3 గంటలలోపల ఇదుమూరుపేటలోని మా ఆఫీసునందు సీల్డుటెండర్లు యివ్వవలెను. టెండరుదారు రూ. 500/-లు ధరావతుకట్టవలెను. హెచ్చుటెండరును నెల్లూరు జిల్లా అసిస్టెంటు కమీషనరు అనుమతిపొందినపిదప ఖాయము చేయబడును. మిగత వివరములు మా ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(2) నెల్లూరు తాలూకా, కొరుటూరు గ్రామములో వేంచేసియుండు శ్రీ పుటనాథస్వామివారి దేవస్థానము తా॥ మొగోలకుల ధాన్యం సుమారు 23 పుట్లు అమ్మబడును. కొనుగోలుదార్లు 5-5-60 తేది మధ్యాహ్నం 3 గంటల లోపల కొరుటూరు గ్రామమున దేవాలయమువద్ద సీల్డుటెండర్లు యివ్వవలెను. టెండరుదారు ముందుగా రూ. 500/-లు ధరావతు కట్టియుండవలెను. హెచ్చుటెండరుదారును నెల్లూరుజిల్లా అసిస్టెంటు కమీషనరు అనుమతిపొందినపిదప ఖాయముచేయబడును. మిగత వివరములు దేవస్థానంవద్ద తెలుసుకొనవలయును.

—కె. సూరన్న, బి. ఏ.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కుష్టు బొల్లి
సర్వ మేహ పొడలకు
గ్యారంటీ చికిత్స
రెడ్డి & కో
శ్రీ కృష్ణాశ్రమం - (స్థాపితం 1920)
హెడ్ ఆఫీసు: గోపాలపురం, తూర్పు గోదావరిజిల్లా
బ్రాంచి: కాపువీధి, నెల్లూరు

సండ్ర గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల టానిక్
ఆయుర్వేదాశ్రమం(ప్రైవేట్)లిమిటెడ్ మద్రాసు

పసిరికలు - కామెర్లు
భయపడపనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.

నెల్లూరుజిల్లా రాజకీయమేళా

(మొదటి పేజీ తరువాయి)

పిమ్మట శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ, యీనాడు కాంగ్రెస్ సేవకులు శిక్షణ్యాన్ని పాటించాలని, వారు న్యాయమైన విషయాలను సూచిస్తే, తాము తప్పక ఆలోచించగలమని చెప్పారు.

తర్వాత పబ్లిక్ సర్వీస్ శాఖామాత్యులు శ్రీ అల్లూరు సత్యనారాయణరాజు ప్రసంగిస్తూ, యీనాడు మన ఆలోచనలలో దృక్పథంలో మార్పులు రావాలన్నారు.

కాంగ్రెసువలె యిన్ని ఘనవిజయాలను సాధించినపార్టీ ప్రపంచ రాజకీయ చరిత్రలోనే లేదనీ, కాని మన దురదృష్టం కాంగ్రెసు కార్యకర్తలు ఆశించినంతగా అనుకోవడం లేదనీ; కాంగ్రెస్ పని అయిపోయిందని, కాంగ్రెస్ పడిపోతున్నదని యితరులంటుంటే కాంగ్రెసువాదులు కలతపడడం, వారు నిరాశా నిస్పృహల్లోవుండడం ప్రమాదకర మనికెప్తూ; కాంగ్రెసు బలహీనపడలేదనీ, అది దినదిన ప్రవర్ధమానమవుతున్నదనీ శ్రీ అల్లూరి ఉద్ఘాటించారు. శత్రువులకంటే కాంగ్రెసువాదులే కాంగ్రెసుకు హానిచేస్తున్నారనీ; కాంగ్రెసును వ్యతిరేకించేవారికి, దుమ్మెత్తిపోసేవారికి కాంగ్రెసులో ముఠాలకి స్థానం వుండరాదన్నారు.

కాంగ్రెసు ఒక మహాప్రవాహంవంటిదనీ, క్రొత్తవారెందరు వచ్చినా దానిలో స్థానం వుంటుందనీ, పాతవారి అనుభవం, క్రొత్తవారి వుత్సాహం సమన్వయం కావాలని చెప్పారు.

తర్వాత దేశరాజకీయ పరిస్థితులను సమీక్షిస్తూ; అవసానకాలంలో రాజాజీ స్వార్థపర వర్గాలు, అభివృద్ధి నిరోధకులైన పెట్టుబడిదారులు, భూస్వాములకు నాయకత్వం వహించడం దురదృష్టకరమన్నారు. రాజాజీ శక్తి, స్వతంత్రపార్టీ శక్తి వాదవాదలా ఖండించడం ప్రతి కాంగ్రెసువాది ముఖ్య కర్తవ్యంగా పెట్టుకోవాలనీ, వచ్చే జనరల్ ఎన్నికలలో రాష్ట్రంలో స్వతంత్రపార్టీ తమ అభ్యర్థులను ఎన్నికలలో నిలబెట్టుకోలేని పరిస్థితి కల్పించాలనీ, స్వతంత్రపార్టీని పూడ్చిపెట్టాలని శ్రీ సత్యనారాయణరాజుగారన్నారు.

కావలి కాల్వ విషయం వివరించారు. సోమశిల విషయంలో తమ శక్తివంచన లేకుండా కృషిచేస్తామనీ, ప్రజల తోడ్పాటుంటే సాధించగలమన్నారు.

తీర్మానాలు

విషయనిర్ణయసభ మధ్యాహ్నం నుండి సాయంత్రం 5 గం. వరకు జరిగింది. శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీ జి. సి. కొండయ్య, శ్రీ బొమ్మ శేషురెడ్డి, శ్రీ వవని శ్రీధరరావు ప్రభృతులు చర్చలలో పాల్గొన్నారు. రాజకీయ, ఆర్థిక, స్థానిక సమస్యలపై అనేక తీర్మానాలు గావించబడినవి.

సమితి, బ్లాకులస్థాయిలో కాంగ్రెసు సంఘాలేర్పాటు చేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాన్ని కోరుతూ, ప్రజాభిలాషబద్ధమైన అభివృద్ధి కార్యక్రమాలలో నిమగ్నులు కావాలని కాంగ్రెసువాదులకు విజ్ఞప్తిచేయబడింది.

నెల్లూరుజిల్లాలో మైకాను వినియోగించెట్టి ఒక చిన్న పరిశ్రమలను నెలకొల్పాలనీ; [illegible] (ఉదయగిరి తాలూకా) రాగి [illegible] అభివృద్ధి చేయాలనీ; నెల్లూరులో

పారిశ్రామిక ఎస్టేట్‌ను, పాలిటెక్నిక్ పాఠశాలను, గూడూరులో మైనింగ్ సాంకేతిక కళాశాలను యీ ఏడే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని మహాసభ కోరింది.

సోమశిల ప్రాజెక్టును తృతీయ ప్రణాళికలో చేర్చాలనీ, కనుపూరు—కావలి కాల్వలను వెంటనే ప్రారంభించాలనీ, జిల్లాలో విరివిగా చిన్ననీటి వనరులను అభివృద్ధిచేయాలని మరొక తీర్మానంలో ప్రభుత్వం అభ్యర్థించబడింది.

ఉత్సవం


రాజకీయ మహాసభకు గంభీరత కలుగచేసింది, జనాకర్షణను కల్గించింది యీ వుత్సవం. ఎద్దులు, రథాలుపోయి, నాగరిక తీర్మానాలకు అనుగుణంగా కాలోలు వుత్సవంలో ట్రాక్టర్లు వుపయోగించబడడం విశేషం. వుత్సవంసాగిన పాతపోస్టాఫీసురోడ్డు, బారకాసు, పెద్దబజారు, చిన్నబజారు, సంతపేట, ట్రంకురోడ్డు రమ్యంగా అలంకరించబడిన చలువపందిళ్లతో, విద్యుద్వర్ణకాంతులతో కళకళలాడినవి. వుత్సవం మూడు గంటలసేపు విజయవిహారం చేసింది. గులాబీ మాలలతో, పూగుచ్ఛాలతో మంత్రులు సంజీవయ్య, సత్యనారాయణరాజు, సుబ్బారెడ్డి; రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నరోత్తమరెడ్డిగారలు ముంచెత్తబడ్డారు. వేసేమాలలకు, తీసివిసరేసే మాలలకు ఎడా పెడాపీ లేదు. మంత్రులు, ప్రజలు పరస్పరం పుష్పవర్షం కురిపించుకున్నారంటే అత్యుక్తిగా తోచవచ్చు. సాగసైన లేగులాబీలకు కలిగే యిలాంటిపాట్లనుచూచే కాబోలు, జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు "పుష్పవిలాపం" వ్రాశారు!

వుత్సవంలో పాల్గొన్న ట్రాక్టరు తొట్లనిండా జనం క్రిక్కిరిసారు. కోలాటభజనలు, కీర్తనలు, ఈలలు — కాస్త వెగటుగానే వుండినవి. అట్లాగాకుండా జాతీయ గీతాలాపన జరిగివుంటే ఎంతో హుందాగా వుండేది.

వుత్సవం జరిగిన మూడుగంటలూ ఆకాశం రత్నాలు, రవ్వలతో కప్పబడిందా అనిపించింది — బాణసంచా కాల్పులవల్ల. ఎవరిదైనా కానివ్వండి దీనిమీద చాల డబ్బు తగులబడింది.

మొత్తానికి వుత్సవం వేలాదిజనాన్ని ఆకర్షించింది. టవునులో మంచి సంచలనాన్ని కల్గించింది. యువనాయకుడు శ్రీ సంజీవి కార్యశూరతకు, నిర్మాణ దక్షతకు చక్కని సాక్ష్యంగా నిలచింది యీ మహోత్సవం.

ఉత్సవ సంరంభంతో మంత్రులు మగ్నులైపోయారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు పరేశన్మయులై నోటివెంబడి కవితాధార ప్రవహించింది. ఈ స్వాగత సత్కారాలు తమను అమందానంద కందాళిత హృదయారవిందులను చేసిందన్నారు శ్రీ సంజీవయ్య. 'అపూర్వం, అసాధారణం, అనన్యసామాన్యం, అనుపమానం, అత్యాశీయం' వంటి విశేషణ పదాలెన్నివున్నవో అన్నిటితో అభివర్ణిస్తూ, యీ మాటలు చాలడంలేదన్నారు. మానవ జీవితంలో యింతకంటే మధురమైన ఘట్టం వుండదన్నారు. శ్రీ ఆనం సంజీవరెడ్డిమీద మంత్రులందరూ మహాదానందంతో మాటమాటకు ప్రశంసలు కురిపించారు. మంత్రులు కొద్దిరోజులైనా తమను తాము మరచిపోయేట్టుచేశారు శ్రీ సంజీవరెడ్డి!



24 తేది వుదయం చినచెరుకూరు ఆనాథ శరణాలయ నూత్నభవనానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు ప్రవేశోత్సవం జరిపారు. మంత్రులకు స్వాగతం చెప్తూ, శరణాలయ చరిత్రను వివరిస్తున్న శ్రీ వేమారెడ్డి రామరాఘవరెడ్డిని చిత్రంలో చూడవచ్చు.

బహిరంగసభ

కాలేజి మైదానంలో బహిరంగసభ జరిగింది. దాదాపు పదిహేనువేల మందికిపైగా ప్రజలు పాల్గొన్నారు. శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

నరోత్తమరెడ్డిగారు ప్రసంగిస్తూ ఆరోజు ప్రతినిధుల సభలో చేసిన చర్చలనుగూర్చి, తీర్మానాలనుగూర్చి సవివరంగా సమీక్షించారు. స్వతంత్రపార్టీకి నెల్లూరు బలమైన కేంద్రమని వారు చాటుకొంటున్నారని, అలా కాదని నిరూపించవలసిన బాధ్యత నెల్లూరు జిల్లా వారిపై వున్నదని నరోత్తమరెడ్డిగారన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు కవితాధోరణిలో తియ్యగా కమ్మగా ఆకువుగా జనాకర్షణీయంగా ప్రసంగించారు. కాంగ్రెస్ సాధించిన ఆశయాన్ని సోదాహరణపూర్వకంగా వివరించారు. కాంగ్రెసులో కొందరు "దొంగలు" వుండవచ్చునని, కాని గంగానదిలో చెడ్డనీరు కలసినంత మాత్రాన దాని పవిత్రత పోవడంలేదని,

—తరువ 11 వ పేజీలో

నెల్లూరు పట్టణమునకు

యింతకుముందు కనివిని ఎరుగని

అంతర్జాతీయ ఫ్రీస్టైయిల్ కుస్తీపోటీలు ప్రారంభము

**** మే 1-వ తేది ప్రోగ్రాం ****

సాయంత్రము 6-40 గంటలకు

వై. ఎం. సి. ఎ. గ్రౌండ్సులో

[చర్చి కాంపౌండు]

జీన్‌మర్ఫీ (ఆస్ట్రేలియన్ ఛాంపియన్)	***	రణధవే (దారాసింగు సోదరుడు)
బారన్‌వాన్‌హెక్సి (సౌత్ యిస్టేలియన్ ఛాంపియన్)	***	తర్‌లోక్‌సింగ్ (సింగపూరు సింహము)
దల్‌జిత్‌రో (గ్రేట్ బ్రిటన్ ఛాంపియన్)	***	మెహరుద్దీన్ (స్టార్ ఆఫ్ ఇస్లామ్)

రెఫరి - పాల్‌కుమేదర్

రేట్లు: రిజర్వుడు రూ. 10; కుర్చీ రూ. 5; బెంచి రూ. 2

☞ పైరెండు తరగతులకు అడ్వాన్సు బుకింగు 30-4-60 తేది ఉదయం 9 గంటల నుండి 'అజంతా హొటలు' వద్ద, 1-5-60 తేది ఉదయము 9 గంటల నుండి స్టేడియంవద్ద.

Edited, Printeb and Published dy N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170 Thipparajuvari Street, Nellore.